Place your advertisements on website

https://rajadhanivartalu.com
call us at whatsapp

94406 62699

# రాజధాని వార్తలు

# RAJADHANI VARTALU

ఏపి రాజధాని అమరావతి రైతులు ఇప్పటికీ ప్రభుత్వం నుండి తమ వార్షిక కౌలు చెల్లింపుల కోసం ఎదురు చూస్తున్నారు. ప్రభుత్వం వారి వార్షిక కౌలు వీలైనంత త్వరగా చెల్లిస్తుందని ఆశిస్తున్నాను. ప్రభుత్వం మరింత ఆలస్యం చేస్తే అవి సరైన పద్ధతి కానే కాదు- పి.హుస్సేన్ ఖాన్, ఎం.ఎస్.సి. ఎడిటర్, రాజధాని వార్తలు

rajadhanivartalu@gmail.com
94406 62699

అమరావతి సంపుటి (Vol) : 7 సంచిక (Issue) : 173 పేజీలు (Pages) : 8 వెల : రూ. 2.00 ఆంధ్రప్రదేశ్ 'రాజధాని' తొలి తెలుగు దినపత్రిక (Andhra Pradesh Capital's First Telugu Daily)

శనివారం, 14 - 2 - 2026

94406 62699 rajadhanivartalu rajadhaniv www.rajadhanivartalu.com NI No.: APTEL/2019/77985 Postal regd: GTR/114/2025-27 స్థాపితం : 2015

## రోడ్డు ప్రమాద బాధితులను ఆదుకునే పీఎమ్ రాహత్.. ప్రారంభించిన ప్రధాని



**ఇంటర్నెట్ డెస్క్:** ప్రధాన మంత్రి నూతన కార్యాలయ భవనం సేవా తీర్థ్‌ను నేడు ప్రధాని మోదీ ప్రారంభించారు. ఇక నూతన కార్యాలయంలో తొలి రోజున ప్రధాని ఓ కొత్త సంక్షేమ పథకాన్ని ప్రారంభించారు. రోడ్డు ప్రమాద బాధితులకు తక్షణ వైద్య సాయం అందించేందుకు పీఎమ్-రాహత్ పేరిట ఈ పథకాన్ని ప్రకటించారు. రోడ్డు ప్రమాదాలు జరిగినప్పుడు బాధితులకు తొలి గంటలో వైద్య సాయం అందడం అత్యవసరం. ఈ సమయాన్ని గోల్డెన్ అవర్‌గా పిలుస్తారు. ఈ సమయంలో వైద్యం అందితే ప్రాణాపాయం చాలా వరకూ తగ్గిపోతుంది. ఇంతటి కీలక సమయంలో నిధుల కొరత కారణంగా వైద్యసేవల్లో జాప్యం జరగకూడదన్న ఉద్దేశంతో కేంద్ర ప్రభుత్వం ఈ పథకాన్ని తీసుకొచ్చింది. పీఎమ్ రాహత్ పథకంలో రోడ్డు ప్రమాద బాధితులకు రూ. 1.5 లక్షల మేర తక్షణ వైద్య సాయం అందుతుంది. కాబట్టి, ఆసుపత్రి వర్గాలు వెంటనే వైద్యం ప్రారంభించాల్సి ఉంటుంది. తమ వద్ద తగిన సౌకర్యాలు లేకపోతే ఆసుపత్రి యాజమాన్యం స్వయంగా అంబులెన్స్‌లో మరో ఆసుపత్రికి పంపించాలి. బాధితుడు డిశ్చార్జ్ అయ్యాక ఆసుపత్రి యాజమాన్యాలు సంబంధిత ప్యాకేజీల మేరకు బిల్లులను పోర్టల్‌లో అప్‌లోడ్ చేయాల్సి ఉంటుంది. ఇక గ్రామీణ మహిళల స్వావలంబన కోసం గతంలో ప్రారంభించిన లఖ్‌పతీ దీదీ పథకాన్ని కేంద్రం మరింత ముందుకు తీసుకెళ్లేందుకు నిశ్చయించింది. గ్రామీణ మహిళలు ఏటా సగటున రూ. 1 లక్ష ఆదాయం సంపాదించాలనే లక్ష్యంతో ప్రభుత్వం ఈ పథకాన్ని తీసుకొచ్చింది. ఈ దిశగా మహిళలకు పలు రంగాల్లో కేంద్రం శిక్షణ ఇస్తోంది. ఈ పథకం కింద ఇప్పటికే సుమారు 3 కోట్ల మంది మహిళలు తమ కుటుంబ సగటు ఆదాయాన్ని రూ. 1 లక్షకు పెంచుకోగలిగారు. నిర్దేశిత సమయానికంటే ముందే ప్రభుత్వం ఈ లక్ష్యాన్ని చేరుకుంది. ఈ నేపథ్యంలో లఖ్‌పతీ దీదీల సంఖ్యను 2029 మార్చ్ నాటికి తొమ్మిది కోట్లకు చేర్చేలా కొత్త లక్ష్యాన్ని ప్రధాని నిర్దేశించారు. ఈ మేరకు ఆదేశాలు జారీ చేశారు.

## జగన్ హయాంలో అసెంబ్లీని బూతుల అడ్డాగా మార్చారు.. సీఎం చంద్రబాబు ధ్వజం



**అమరావతి, (రాజధాని వార్తలు):** వైసీపీ అధినేత వైఎస్ జగన్ మోహన్ రెడ్డిపై ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. జగన్ హయాంలోని ఐదేళ్లు జరిగింది మామూలు విధ్వంసం కాదని ఆరోపించారు. తనలాంటి వాళ్లు ఎంతో మంది నాడు కనీళ్లు పెట్టుకున్నారంటే వైసీపీ పాలన ఎలా సాగిందో అర్థం చేసుకోవచ్చన్నారు సీఎం. శుక్రవారం ఏపీ అసెంబ్లీలో గవర్నర్ అబ్దుల్ నజీర్ ప్రసంగానికి ధన్యవా దాలు తెలిపే తీర్మానం ప్రవేశపెట్టారు. ఈ సందర్భంగా సీఎం చంద్రబాబు మాట్లాడుతూ.. చట్టసభ అనేది ప్రజా దేవాలయమన్నారు. ఇటీవల విద్యార్థులతో మాక్ అసెంబ్లీ నిర్వహించామని తెలిపారు. సభలోని సభ్యులకంటే.. మాక్ అసెంబ్లీలోని విద్యార్థులే చక్కగా ప్రసంగించారని కొనియాడారు. ఒకప్పుడు ఈ అసెంబ్లీ అనుచిత వ్యాఖ్యలకు నమూనాగా ఉండేదన్నారు. అసెంబ్లీలో తనకు జరిగిన అవమానానికి నాడు కన్నీళ్లు పెట్టుకోవాల్సి వచ్చిందన్నారు. 2019-2024 మధ్య తనలా కన్నీళ్లు పెట్టుకున్న వారెందరో ఉన్నారని ప్రస్తావించారాయన.

**20 నెలల్లో అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలు..**

కూటమి ప్రభుత్వ హయాంలో 20 నెలల్లో ఎన్నో అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలు చేపట్టామని చంద్రబాబు పేర్కొన్నారు. రాజధాని కోసం 29 వేల మంది రైతులు.. 33 వేల ఎకరాలు ఇచ్చారని తెలిపారు. భూములిచ్చిన రైతులకు మనం ఒక్క పైసా కూడా ఇవ్వలేదన్నారు. అభివృద్ధి చేసి ప్లాట్లు ఇస్తామని చెప్పామని తెలిపారు. నోటీసులివ్వకుండా నన్ను అరెస్ట్ చేశారని ఆవేదన వ్యక్తం చేశారు. పవన్ కల్యాణ్ విశాఖ పర్యటనకు వెళ్తే అడ్డుకున్నారని ధ్వజమెత్తారు. నాడు మమ్మల్ని అడ్డుకున్న వాళ్లు.. నేడు నీతులు చెబుతున్నారని విమర్శించారు. రాష్ట్ర పునర్నిర్మాణం కోసం టీడీపీ, జనసేన, బీజేపీ కలిశాయని చెప్పుకొచ్చారు. ప్రభుత్వ వ్యతిరేక ఓటు చీలకూడదనే పొత్తు పెట్టుకున్నామని స్పష్టం చేశారు. ఇవన్నీ ప్రజలు గమనిస్తుంటారని.. సరైన సమయంలో సరైన నిర్ణయం తీసుకుంటామన్నారు. దేశ చరిత్రలో ఎన్నడూ లేని విధంగా 94 శాతం స్ట్రైక్‌రేట్‌తో తమను గెలిపించారని తెలిపారు.

**పెన్షన్ల కోసం రూ.34 వేల కోట్లు ఖర్చు..**

పెన్షన్ల కోసం ఏటా రూ. 34 వేల కోట్లు ఖర్చు చేస్తున్నామని సీఎం పేర్కొన్నారు. దేశంలో ఇంత పెద్ద మొత్తంలో పెన్షన్లు ఇస్తున్న రాష్ట్రం ఏదీ లేదని చెప్పుకొచ్చారు. ఈ ఏడాదిలో 1,000 ఏసీ బస్సులను తీసుకొస్తున్నామన్నారు. 20 నెలల్లో ఇంత చేయగలిగామా.! అని ఆశ్చర్యపోయేలా అందరూ సహకరించారని తెలిపారు. విభజన జరగడం వల్ల రాష్ట్రానికి కొంత మేర నష్టం వాటిల్లిందని ప్రస్తావించారు. నాడు ఏ వైపూ తాను సపోర్టు చేయకుండా తటస్థంగా ఉన్నానని వివరించారు. 2014-2019 మధ్య ఏడాదిలోనే అసెంబ్లీ కట్టామని.. ఇక్కడ అసెంబ్లీ రావడానికి కారణం 29 వేల మంది రైతులు 33 వేల ఎకరాల భూమిని ఇచ్చారని తెలిపారు. వారికి పైసా కూడా ఇవ్వలేకపోయామన్నారు. అయితే అదే టెంపో కంటిన్యూ అయి ఉంటే రికవర్ అయ్యేవాళ్లమని చెప్పుకొచ్చారు.

**7 శ్వేతపత్రాలు ఇచ్చాం..**

నాడు ముగ్గురు కలిసి పోటీ చేశామని.. కేంద్రం కూడా భాధ్యత తీసుకోవాల్సి వచ్చిందని సీఎం పేర్కొన్నారు. 'రాష్ట్రంలో వైసీపీ హయాంలోని విధ్వంసంపై 7 శ్వేతపత్రాలు ఇచ్చాం. సంక్షేమంలో ఎవ్వరూ ఊహించని విధంగా ప్రపంచంలోనే అతిపెద్ద డీబీటీ ప్రోగ్రాం చేస్తున్నాం. రూ. 2700 కోట్లు నెలకు ఈ పథకం కింద ఇస్తున్నాం. బకాయిలు కూడా ఇచ్చాం. పిల్లలందరికి తల్లికి వందనం పథకం కింద రూ. 10,700 కోట్లు ఇచ్చాం. స్త్రీశక్తి ద్వారా సుమారు 443 కోట్ల మంది ప్రయాణం చేశారు. ఈ విషయంలో ఆర్టీసీని అభినందిస్తున్నా. ఈ ప్రోగ్రాం సక్సెస్ మాత్రమే కాదు.. ప్రభుత్వానికీ మంచి పేరు తెచ్చింది. త్వరలో మరో వెయ్యి ఏసీ బస్సులు తెస్తాం. మూడు సిలిండర్లు ఉచితంగా ఇస్తున్నాం. అన్నదాత సుఖీభవ కింద రూ. 20 వేల నగదును రైతుల అకౌంట్లలో వేస్తాం. అన్ని నియోజకవర్గాల్లో అన్నా క్యాంటిన్లను ఏర్పాటు చేస్తున్నాం' అని చంద్రబాబు పేర్కొన్నారు.

## అమరావతి - స్వచ్ఛ ఆంధ్ర కార్పోరేషన్

### - ఆప్‌కాస్ట్‌తో కలిసి వేస్ట్ మేనేజ్‌మెంట్, రీసైక్లింగ్ స్టార్టప్ ఇంక్యుబేషన్ సెంటర్ల ఏర్పాటు - స్వచ్ఛ ఆంధ్ర కార్పోరేషన్ చైర్మన్ పట్టాభిరామ్ వెల్లడి

**విజయవాడ, (రాజధాని వార్తలు):** ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర శాస్త్ర, సాంకేతిక మండలి (ఆప్‌కాస్ట్)తో కలిసి రాష్ట్రంలో వేస్ట్‌మేనేజ్‌మెంట్, స్టార్టప్ ఇంక్యుబేషన్ సెంటర్లను ఏర్పాటు చేస్తున్నట్లు స్వచ్ఛ ఆంధ్ర కార్పోరేషన్ చైర్మన్ కొమ్మారెడ్డి పట్టాభిరామ్ చెప్పారు. విజయవాడ భవానీపురంలోని వీడీ పురంలో ఉన్న అప్‌కాస్ట్ ప్రాంతీయ విజ్ఞాన పట్టాభిరామ్ శుక్రవారం సందర్శించారు. ఈ సందర్భంగా పట్టాభిరామ్ మాట్లాడుతూ, నూతన ఆలోచనలతో ముందుకు వచ్చే యువతకు ఉపయోగపడే విధంగా, వారికి సహకరించాలని నిర్ణయించినట్లు చెప్పారు. భవిష్యత్తులో ఈ రంగానికి ఎంతో ప్రాధాన్యత లభిస్తుందన్నారు. ట్రియన్ డాలర్ల ఎకానమీ స్థాయికి ఈ రంగం చేరుకుంటుదని చెప్పారు. పారిశుద్ధ్య మౌలిక సదుపాయాలు, వ్యర్థాల నిర్వహణ, కార్పోరేట్ సామాజిక బాధ్యత (సీఎస్ఆర్), శాస్త్రీయ పర్యావరణ వ్యవస్థలను అభివృద్ధి చేయడం, సంస్థాగత అభివృద్ధి తదితర పలు అంశాలపై ఆప్‌కాస్ట్ సభ్య కార్యదర్శి, సీఈఓ ప్రొఫెసర్ కె. శరత్ కుమార్ తో చర్చించినట్లు తెలిపారు. ప్రభుత్వ విధానాలకు అనుగుణంగా పారిశుద్ధ్య మౌలిక సదుపాయాలను బలోపేతం చేయడం, వ్యర్థ పదార్థాల నిర్వహణ కార్యక్రమాలను వేగవంతం చేయడం, స్థిరమైన, సమ్మిళిత వృద్ధి కోసం సంస్థాగత సామర్థ్యాన్ని పెంచడంపై నిర్మాణాత్మకంగా చర్చలు జరిగినట్లు వివరించారు. ముందుగా ఆప్‌కాస్ట్ సీఈఓ శరత్ కుమార్ చైర్మన్ పట్టాభిరామ్ కు స్వాగతం పలికారు. ప్రాంతీయ కేంద్ర మొత్తాన్ని పట్టాభిరామ్ కలియతిరిగారు. అనంతరం, రాష్ట్ర వ్యాప్తంగా సైన్స్ వ్యాప్తి, నూతన ఆవిష్కరణలు, పర్యావరణ పరిరక్షణ, సంస్థాగత అభివృద్ధికి ఆప్‌కాస్ట్



చేపట్టిన కార్యక్రమాలను శరత్ కుమార్ చైర్మన్ పట్టాభిరామ్‌కు వివరించారు. ఆప్‌కాస్ట్ ప్రాంతీయ విజ్ఞాన కేంద్రంలో పారిశుద్ధ్య మౌలిక సదుపాయాల పెంపుదలకు కావలసిన సౌకర్యాలకు సంబంధించి ఒక ప్రతిపాదనను చైర్మన్ పట్టాభిరామ్‌కు ఆయన సమర్పించారు. పరిశుభ్రత, పర్యావరణ పరిరక్షణ బాధ్యతగా 'స్వచ్ఛ్ బడి' కార్యక్రమాన్ని స్వీకరించాలని ఆప్‌కాస్ట్ కౌన్సిల్ ప్రతిపాదించినట్లు తెలిపారు. కౌన్సిల్ లక్ష్యాలను చైర్మన్ పట్టాభిరామ్ మెచ్చుకున్నారు. ఆప్‌కాస్ట్ సీఈఓ తెలిపిన అన్ని అభివృద్ధి ప్రతిపాదనలకు పట్టాభిరామ్ పూర్తి మద్దతు తెలిపారు. ప్రజారోగ్యం, భద్రతా ప్రమాణాలకు అనుగుణంగా ఆధునికంగా, సార్వత్రికంగా అందుబాటులో ఉన్న వాష్‌రూమ్ మౌలిక సదుపాయాల స్థాపనకు సహకరిస్తామని హామీ ఇచ్చారు. స్వచ్ఛాంధ్ర కార్పోరేషన్ చైర్మన్ పట్టాభిరామ్ ఇచ్చిన హామీతో తాము చేపట్టిన కార్యక్రమాలు మరింత నిర్మాణాత్మక పద్ధతిలో అమలవుతాయని ఆప్‌కాస్ట్ సీఈఓ శరత్ కుమార్ చెప్పారు. తద్వారా శాస్త్రీయ పర్యావరణ వ్యవస్థను సృష్టించడానికి అవకాశం ఏర్పడుతుందన్నారు.

## ఎన్నికలకు ముందు బొనాంజా.. ఒక్కో మహిళ ఖాతాలో రూ.5,000

**చెన్నై:** తమిళనాడు అసెంబ్లీ ఎన్నికలు ముంచుకొస్తున్న వేళ ముఖ్యమంత్రి ఎంకే స్టాలిన్ రాష్ట్రంలోని మహిళలకు శుభవార్త చెప్పారు. కలైంగర్ పథకం కింద రాష్ట్రంలోని 1.31 కోట్ల మంది మహిళలకు ఒక్కొక్కరికి రూ. 5,000 చొప్పున వారి ఖాతాల్లో జమ చేసినట్టు తెలిపారు. ప్రభుత్వం నెలవారీ సాయంగా మహిళలకు రూ. 1,000 అందిస్తుండగా.. ఈసారి ఫిబ్రవరి, మార్చి, ఏప్రిల్ నెలల మొత్తం కలిపి రూ. 3,000, సమ్మర్ స్పెషల్‌గా మరో రూ. 2,000 కలిపి ఈ మొత్తాన్ని మహిళా లబ్ధిదారుల ఖాతాల్లో జమ చేసినట్టు చెప్పారు. ఏప్రిల్-మే అసెంబ్లీ ఎన్నికల్లో తమ ప్రభుత్వం తిరిగి అధికారంలోకి వస్తే మహిళా లబ్ధిదారులకు ఇస్తున్న నెలవారీ సాయం రూ. 2,000కు పెంచుతామని ఒక వీడియో సందేశంలో స్టాలిన్ ప్రకటించారు. ప్రభుత్వం నెలవారీ అందిస్తున్న రూ. 1000 సాయాన్ని అసెంబ్లీ ఎన్నికలు, ఎన్నికల ప్రవర్తనా నియమావళి సాకుతో నిలిపివేసేందుకు బీజేపీ, అన్నా డీఎంకే కుట్ర పన్నుతున్నాయని స్టాలిన్ ఆరోపించారు. దీనిని దృష్టిలో ఉంచుకుని ఫిబ్రవరి, మార్చి, ఏప్రిల్ మాసాల సాయాన్ని ఒకేసారి కలిపి మహిళల ఖాతాలో జమ చేయా లని ప్రభుత్వం నిర్ణయం తీసుకుందన్నారు. సమ్మర్ స్పెషల్ ఖర్చుల కింద రూ.



2,000 అదనంగా ఖాతాలో జమ చేసినట్టు చెప్పారు. 'మూడు నెలలపాటు సాయం అందకుంటే మీరు ఎదుర్కొనే సమస్యలు నేను ఊహించగలను. మందులు, పరీక్షల సమయంలో పిల్లలకు ఖర్చులు ఎక్కడి నుంచి తెస్తారు?. ఆ కారణంగానే మీ అకౌంట్లలో రూ. 5,000 జమ చేయాలని ఆదేశించాను. ఎన్నికల సాకుతో కలైంగర్ పథకం ఆపేందుకు వాళ్లు (బీజేపీ) చేస్తున్న ప్రయత్నాన్ని ద్రవిడియన్ మోడల్ గవర్నమెంట్ తిప్పికొట్టింది' అని స్టాలిన్ పేర్కొన్నారు. కాగా, తమిళనాడు రుణభారం ఇప్పటికే రూ. 9 లక్షల కోట్లు దాటిందని, సమ్మర్‌కు రూ. 2,000 చొప్పున సాయం, నెలవారీ సాయం పెంచుతామని ప్రకటించడం వల్ల ఖజానాపై మరింత భారం పడే అవకాశం ఉందని విశ్లేషకులు అంచనా వేస్తున్నారు.

## సాగరమాల ద్వారా మత్స్యకారులకు న్యాయం : మంత్రి అచ్చెన్నాయుడు

**అమరావతి, (రాజధాని వార్తలు):** ఏపీ అసెంబ్లీ సమావేశాల్లో మూడో రోజు ప్రశ్నోత్తరాల కార్యక్రమం కొనసాగుతోంది. పెందుర్తి నియోజకవర్గంలో మినీ జెట్టి నిర్మాణంపై పంచకర్ల రమేశ్ బాబు ప్రశ్నించారు. ఆయన అడిగిన ప్రశ్నకు ఏపీ మంత్రి కింజరాపు అచ్చెన్నాయుడు సమాధానం ఇచ్చారు. జువలదిన్నె, మచిలీపట్నం వంటి ఫిషింగ్ హర్బర్‌ల నిర్మాణాలు తుది దశలో ఉన్నాయని వివరించారు. పనులు లేని సమయంలో రూ. 10 వేల నుంచి రూ. 20 వేలకు పెంచి పని కల్పించామన్నారు. విశాఖపట్నం హర్బర్ చాలా దారణంగా తయారైందని అన్నారు. విశాఖపట్నం పోర్టు అథారిటీ ఆధ్వర్యంలో అధునాతన పనులు చేస్తున్నామని చెప్పుకొచ్చారు. సాగరమాల కార్యక్రమం ద్వారా మత్స్యకారులను న్యాయం చేస్తామన్నారు. కాకినాడ ఫిషింగ్ హర్బర్‌ను మరింత అభివృద్ధి చేస్తామని తెలిపారు. ముత్యాలమ్మపాలెం జెట్టి నిర్మాణానికి సరైనదని ప్రభుత్వం రిపోర్టు కూడా ఇచ్చిందని అచ్చెన్నాయుడు పేర్కొన్నారు.

**వితంతు పెన్షన్లపై త్వరలో నిర్ణయం : మంత్రి శ్రీనివాస్**

అలాగే.. పెన్షన్లకు సంబంధించి అసెంబ్లీలో ప్రశ్నోత్తరాలు కొనసాగుతున్నాయి. ఇందులో భాగంగా.. ఉంగుటూరు ఎమ్మెల్యే పత్సమట్ల ధర్మరాజు పలు ప్రశ్నలు సంధించారు. 2024 తర్వాత పలువురికి వితంతు పెన్షన్లు రావడం లేదని ప్రశ్నించారు.

## ఉచిత దర్శన మార్గంలో శ్రీవారిని దర్శించుకున్న ఆ జిల్లా కలెక్టర్



**నంద్యాల జిల్లా, (రాజధాని వార్తలు):** శ్రీశైలం భ్రమరాంబికా మల్లికార్జునస్వామి మహా శివరాత్రి బ్రహ్మోత్సవాలకు భక్తులు అధిక సంఖ్యలో తరలి వస్తున్నారు. శుక్రవారం నాడు శ్రీశైలంలో శ్రీ భ్రమరాంబ మల్లికార్జునస్వామి, అమ్మవార్లను దర్శించుకోవడానికి వచ్చిన జిల్లా కలెక్టర్ రాజకుమారి గణియా.. ఉచిత క్యూ లైన్లో సాధారణ భక్తులతో కలిసి దర్శనం చేసుకున్నారు. ఈ దర్శనానికి 20 నిమిషాల సమయం పట్టింది. అనంతరం భక్తులకు కల్పిస్తున్న ఏర్పాట్లు, ఉచిత దర్శన క్యూ లైన్ల నిర్వహణ, భద్రతా ఏర్పాట్లు, తాగునీరు, శానిటేషన్, వైద్య సదుపాయాలను పరిశీలించారు. భక్తులకు ఎలాంటి అసౌకర్యం కలగకుండా అన్ని విభాగాలు సమన్వయంతో పని చేయాలని అధికారులను ఆదేశించారు. ఏమైనా ఇబ్బందులు ఉన్నాయా? అని భక్తులను అడిగి తెలుసుకున్నారు కలెక్టర్ రాజకుమారి. ఇదిలా ఉంటే.. ప్రత్యేక దర్శనాల కంటే సాధారణ భక్తులకు ప్రాధాన్యత ఇస్తూ ఉచిత క్యూ లైన్ ద్వారా తక్షణ దర్శనం కల్పించారు దేవస్థాన అధికారులు. భక్తులు నియమ నిబంధనలు పాటిస్తూ స్వామి అమ్మవార్ల దర్శనం చేసుకోవాలని రాజకుమారి సూచించారు.



ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర గవర్నర్ జస్టిస్ ఎస్ అబ్దుల్ నజీర్‌ని విజయవాడలోని లోక్ భవన్లో ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా బడ్జెట్ సమావేశాల్లో గౌరవ గవర్నర్ ప్రసంగానికి ధన్యవాదాలు తెలిపారు.

# "కార్మికులకు అండగా వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ – కాకాణి"






**నెల్లూరు, (రాజధాని వార్తలు):** లేబర్ కోడ్‌లకు వ్యతిరేకంగా వామపక్ష సంఘాలు ఇచ్చిన పిలుపుకు నెల్లూరు జిల్లా వైయస్సార్ ట్రేడ్ యూనియన్ అధ్యక్షులు జయ కుమార్ రెడ్డి ఆధ్వర్యంలో భారీ బైక్ ర్యాలీ నిర్వహించి పాల్గొన్న వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ ట్రేడ్ యూనియన్ నాయకులు. నెల్లూరు జిల్లా వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ కార్యాలయం నుండి మాజీ మంత్రివర్యులు మరియు జిల్లా వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు కాకాణి గోవర్ధన్ రెడ్డి సమక్షంలో జెండా ఊపి బైక్ ర్యాలీని ప్రారంభించిన వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు ఎల్లసిరి గోపాల్ రెడ్డి పాల్గొన్న నెల్లూరు రూరల్ నియోజకవర్గం ఇంచార్జ్ ఆనం విజయకుమార్ రెడ్డి, వామపక్ష పార్టీల అనుబంధ సంఘాలు, పిలుపునిచ్చిన నిరసన పోరాటానికి మద్దతునిస్తూ, కార్మికులకు అండగా పాల్గొన్న నెల్లూరు జిల్లా వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ శ్రేణులు మాజీ ముఖ్యమంత్రి జగన్ మోహన్ రెడ్డి నాయకత్వంలో కార్మికులకు ఎల్లవేళలా, అన్ని విధాల అండగా నిలుస్తామని ప్రకటించిన నెల్లూరు జిల్లా వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ ట్రేడ్ యూనియన్ అధ్యక్షులు జయ కుమార్ రెడ్డి, ట్రేడ్ యూనియన్ నాయకులు, కార్యకర్తలు.

# ఏపీలో 31 హాస్టళ్ల నిర్మాణానికి రూ.75.39 కోట్లు

## - ధర్తీ ఆబా జన్ జాతీయ గ్రామ్ ఉత్కర్ష్ అభియాన్ పథకంపై వివరాలు కోరిన ఎంపీ వేమిరెడ్డి - సమాధానమిచ్చిన కేంద్ర గిరిజన శాఖ సహాయ మంత్రి



**నెల్లూరు, (రాజధాని వార్తలు):** ధర్తీ ఆబా జన్ జాతీయ గ్రామ్ ఉత్కర్ష్ అభియాన్ (DAJGUA) పథకం కింద ప్రభుత్వం ఆంధ్రప్రదేశ్‌లోని నెల్లూరు జిల్లాలో యాభై పడకల హాస్టల్ భవనాన్ని మంజూరు చేసిందా అని ఎంపీ వేమిరెడ్డి ప్రభాకర్‌రెడ్డి లోక్‌సభలో ప్రశ్నించారు. హాస్టల్ నిర్మించాలని ప్రతిపాదించబడిన ప్రాంతం, ప్రయోజనం పొందనున్న విద్యార్థుల సంఖ్యను తెలియజేయాలన్నారు. హాస్టల్ నిర్మాణం కోసం మంజూరు అయిన నిధులలో ఎంత ఖర్చు చేశారు. పూర్తి చేయడానికి పట్టే సమయం వంటి వివరాలు కోరారు. ఎంపీ వేమిరెడ్డి ప్రభాకర్ రెడ్డి ప్రశ్నలకు కేంద్ర గిరిజన వ్యవహారాల శాఖ సహాయ మంత్రి శ్రీ దుర్గాదాస్ ఉయికే సమాధానం ఇచ్చారు. కేంద్ర ప్రభుత్వం ధర్తి ఆబా జన్ జాతీయ గ్రామ్ ఉత్కర్ష్ అభియాన్ (DAJGUA)ను అక్టోబర్ 2, 2024న ప్రారంభించిందని, 5 సంవత్సరాలలో 30 రాష్ట్రాలు/కేంద్ర పాలిత ప్రాంతాలలోని 549 జిల్లాలు మరియు 2,911 బ్లాకులలో 63,843 గ్రామాల్లో మౌలిక సదుపాయాల కల్పన, ఆరోగ్యం, విద్య, అంగన్‌వాడీ భవనాల్లో సౌకర్యాలను మెరుగుపరచడం, జీవనోపాధి అవకాశాలను అందించడం లక్ష్యంగా పనిచేస్తుందన్నారు. అభియాన్ మొత్తం బడ్జెట్ వ్యయం రూ. 79,156 కోట్లు (కేంద్ర వాటా: 56,333 కోట్లు మరియు రాష్ట్ర వాటా: 22,823 కోట్లు) అని తెలిపారు. ప్రతి సంబంధిత మంత్రిత్వ శాఖకు అభియాన్ కింద బడ్జెట్, లక్ష్యాలను కేటాయించారన్నారు. అభియాన్ కింద, గిరిజన వ్యవహారాల మంత్రిత్వ శాఖ (MoTA) ఆంధ్రప్రదేశ్‌లోని నెల్లూరు జిల్లా, కావలిలోని APTW రెసిడెన్షియల్ స్కూల్‌లో ఎస్టీ విద్యార్థుల కోసం 60 పడకల హాస్టల్ భవనం మంజూరు చేసిందన్నారు. మార్గదర్శకాలకు అనుగుణంగా రాష్ట్ర ప్రభుత్వాల నుంచి అందిన ప్రతిపాదనలను పరిగణనలోకి తీసుకుని హాస్టళ్ల కేటాయింపు, నిర్మాణాలను ఆమోదించడం జరుగుతుందన్నారు. దీని ప్రకారం, నెల్లూరు జిల్లాలోని హాస్టల్‌తో సహా మొత్తం రూ. 75.39 కోట్ల వ్యయంతో ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో 31 హాస్టళ్లను కేంద్ర గిరిజన శాఖ ఆమోదించగా.. రూ.16.92 కోట్లు విడుదల చేసిందన్నారు. హాస్టళ్ల నిర్మాణానికి ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం టెండర్లు పిలిచిందని పేర్కొన్నారు.

# ఉపాధి హక్కును కాలరాస్తున్నారు

## - మహాత్మా గాంధీ పేరును తొలగించడం దుర్మార్గం : పిసిసి అధ్యక్షురాలు వైయస్ షర్మిల






**నెల్లూరు, (రాజధాని వార్తలు):** మహాత్మా గాంధీ గ్రామీణ ఉపాధి హామీ పథకం పరిరక్షణ పోరాట యాత్రలో భాగంగా మనుబోలు మండలం అక్కంపేట గ్రామంలో పీసీసీ అధ్యక్షులు వైఎస్ షర్మిల రెడ్డి అధ్యక్షతన భారీ బహిరంగ సభ నిర్వహించారు, డిసిసి అధ్యక్షుడు నారపరెడ్డి కిరణ్ కుమార్ రెడ్డి ఆధ్వర్యంలో నిర్వహించిన సభలో మొదటగా రాజశేఖర్ రెడ్డి కాంస్య విగ్రహాన్ని ఆవిష్కరించారు. అనంతరం షర్మిల రెడ్డి మాట్లాడుతూ పేద ప్రజల జీవనోపాధి రాజ్యాంగబద్ధమైన పని చేసే హక్కును బిజెపి ప్రభుత్వం కాలరాశిందని వాపోయారు. న్యాయమైన వేతనాలు పొందే హక్కు పై దాడి జరిగిందని పంచాయతీరాజ్ పై రాష్ట్ర ఆర్థిక వ్యవస్థపై దాడిగా అభివర్ణించారు.

గ్రామీణ ఉపాధి హామీ పథకానికి జాతిపిత మహాత్మా గాంధీ పేరు తొలగించడం తీవ్ర అన్యాయమని పేర్కొన్నారు, గ్రామీణ ప్రాంతంలో పేద ప్రజలకు పని కల్పించడం కూడా మోదీ, కేంద్రం నిర్ణయించడం కేవలం కాంట్రాక్టర్లు, మధ్యవర్తులకు మేలు చేయడానికే తప్ప పేద ప్రజల కొరకు కాదని అన్నారు. దీనివల్ల గ్రామీణ ప్రాంత ప్రజలు పనిని అడిగే హక్కు కోల్పోతారని, ఎస్సీ ఎస్టీలు బీసీలు మహిళలు స్వయం ఉపాధి కోల్పోయే ప్రమాదం ఉందని కేంద్రం పెత్తనం కోసమే ఈ పథకానికి పేరు మార్చారని అన్నారు. డిసిసి అధ్యక్షుడు నారపరెడ్డి కిరణ్ కుమార్ రెడ్డి మాట్లాడుతూ ఈ పథకం వల్ల గతంలో నిరుద్యోగం వలసలు తగ్గాయని, మహిళల ఆర్థిక స్థితి గతులు నేడు కుంటుపడే పరిస్థితులు ఉన్నాయని అన్నారు, 20 సంవత్సరాల క్రితం రాజశేఖర్ రెడ్డి ప్రారంభించిన ఈ పథకం తక్షణ కర్తవ్యంగా పునరుద్ధరించాలని, గ్రామీణ ప్రాంతాల అభి వృద్ధికి సంజీవనిలాంటి రాజ్యాంగబద్ధమైన హక్కును పునరుద్ధరిం చాలని, కనీస వేతనం 400 రూపాయలు వచ్చే విధంగా కేంద్రం చర్యలు తీసుకోవాలని అన్నారు. తదనంతరం షర్మిల గతంలో కరువు పనులకు వెళ్తున్న మహిళల స్థితిగతులను వారి పడుతున్న కష్టాలను స్వయంగా అడిగి తెలుసుకున్నారు. కార్యక్రమంలో రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ మస్తాన్వలి, ఏ ఐ సి సి ప్రధాన కార్యదర్శి గణేష్ యాదవ్, రాష్ట్ర ఉపాధ్యక్షులు ఉడత వెంకటరావు యాదవ్, జిల్లా ఇంచార్జ్ ఎం గోపాల్ రెడ్డి, రాష్ట్ర ప్రధాన కార్యదర్శి పంట శ్రీనివాసరెడ్డి, డాక్టర్ యశోదర, రాష్ట్ర నాయకులు నాగరాజు, మార్టిన్, కమలాకర్, సర్వేపల్లి కోఆర్డినేటర్ హరి,తిరుపతి డిసిసి బాలగురవం బాబు, బాల సుధాకర్, జిల్లా ప్రధాన కార్యదర్శి కే సంజయ్ కుమార్, లీగల్ సెల్ చైర్మన్ సుధీర్, నగర కాంగ్రెస్ అధ్యక్షులు ఇర్ఫాన్, రూరల్ మల్లికార్జున్ రెడ్డి, అల్లావుద్దీన్, హుస్సేన్ భాష, శ్రీరాములు, మల్లీ కిషోర్ రెడ్డిమోహన్, బద్రి, అనీఫ్, జాను తదితరులు పాల్గొన్నారు.

# రెండవ శనివారం సెలవు దినంగా ప్రకటించాలి : ఎంటిఏ డిమాండ్



**నెల్లూరు, (రాజధాని వార్తలు):** వర్షాకాలంలో తుఫాన్ కారణంగా ప్రభుత్వం స్కూల్‌లకి కొన్ని రోజులు సెలవులు ప్రకటించిన కారణంగా ఈ విద్యా సంవత్సరంలో 220 పని దినాలు తగ్గకుండా ఉండడానికి రెండవ శనివారాలు పనిచేయాలని గౌరవ రాష్ట్ర ఉన్నతాధికారులు ఉత్తర్వులు ఇచ్చిన విషయం తెలిసిందే. తదనుగుణంగా డిసెంబర్, జనవరి నెలలలో రెండవ శనివారాలు స్కూల్లు పనిచేయడం జరిగింది. అయితే 220 పనిదినాలు సరిపోయినా కూడా కొన్ని జిల్లాల్లో ఈ నెలలో కూడా రెండవ శనివారం పని చేయాలని అధికారులు సూచిస్తున్నారని ఉపాధ్యాయులు వాపోతున్నారు. అంతేగాక ఆప్షనల్ హాలిడే రోజులలో కూడా స్కూల్‌కి సెలవులు లేని కారణంగా ఈ విద్యా సంవత్సరంలో పని దినాలు 220 కంటే ఎక్కువగానే వస్తున్నాయి. కావున ఈ ఫిబ్రవరి నెలలో వచ్చే రెండవ శనివారం (14వ తేది)ను సెలవు దినంగా ప్రకటించాలని ఉపాధ్యాయులు విద్యాశాఖ ఉన్నతాధికారులను కోరుకుంటున్నారు. కావున విద్యాశాఖ ఉన్నతాధికారులు పై అంశాన్ని పరిగణనలోనికి తీసుకొని పనిదినాలు 220 రోజులు తగ్గని స్కూల్‌లకు రెండవ శనివారం సెలవు ప్రకటించుకొనే వెసులుబాటు కల్పించాలని మహాజన టీచర్స్ అసోసియేషన్ నాయకులు విద్యాశాఖ ఉన్నతాధికారులను కోరుకుంటున్నారు.

# డిజిటల్ టెక్నాలజీతో ఆరోగ్య రంగంలో విప్లవం : కందికట్ల రాజేశ్వరి

## - దేశ ఆరోగ్య రంగం డిజిటల్ మార్పు దిశగా ముందుకు : బిజెపి నేత

## - డిజిటల్ ఇండియా పథకాలతో మెరుగైన వైద్య సేవలు : రాజేశ్వరి



**నెల్లూరు, (రాజధాని వార్తలు):** భారతదేశ ఆరోగ్య రంగంలో జరుగుతున్న డిజిటల్ మార్పు దేశానికి ఎంతో కీలకమైందని బిజెపి రాష్ట్ర నాయకురాలు కందికట్ల రాజేశ్వరి పేర్కొన్నారు. ఇటీవల విడుదలైన నివేదికల ప్రకారం, భారత ఆరోగ్య రంగం డిజిటల్ సాంకేతికతల ద్వారా వేగంగా మార్పు దిశగా సాగుతోందని ఆమె తెలిపారు. ఈ మార్పులు రోగులకు మెరుగైన సేవలు అందించడమే కాకుండా, వైద్య వ్యవస్థను మరింత పారదర్శకంగా, సమర్థవంతంగా మార్చనున్నాయని అన్నారు. ప్రధానమంత్రి నరేంద్ర మోదీ నాయకత్వంలో కేంద్ర ప్రభుత్వం తీసుకొచ్చిన డిజిటల్ ఇండియా, ఆయుష్మాన్ భారత్, నేషనల్ డిజిటల్ హెల్త్ మిషన్ వంటి పథకాలు ఆరోగ్య రంగంలో విప్లవాత్మక మార్పులకు దారి తీస్తున్నాయని ఆమె పేర్కొన్నారు. ఈ కార్యక్రమాల వల్ల గ్రామీణ ప్రాంతాల వరకు ఆధునిక వైద్య సేవలు చేరుతున్నాయని తెలిపారు. డిజిటల్ టెక్నాలజీ ద్వారా టెలీమెడిసిన్, ఆన్‌లైన్ అపాయింట్‌మెంట్లు, ఎలక్ట్రానిక్ హెల్త్ రికార్డులు వంటి సదుపాయాలు అందుబాటులోకి రావడం వల్ల ప్రజలకు సమయం, ఖర్చు రెండూ ఆదా అవుతున్నాయని ఆమె అన్నారు. భవిష్యత్తులో ఆరోగ్య రంగంలో కృత్రిమ మేధస్సు, రోబోటిక్స్, డేటా అనలిటిక్స్ వంటి సాంకేతికతలు మరింత కీలక పాత్ర పోషిస్తాయని, దీనికి అనుగుణంగా రాష్ట్రంలో కూడా డిజిటల్ హెల్త్ మౌలిక వసతులను బలోపేతం చేయాల్సిన అవసరం ఉందని కందికట్ల రాజేశ్వరి అభిప్రాయపడ్డారు. ప్రజలకు నాణ్యమైన, అందుబాటు ధరల వైద్యసేవలు అందించడం బిజెపి ప్రభుత్వ ప్రధాన లక్ష్యమని ఆమె స్పష్టం చేశారు.

# ఏపీ బ్రాండ్ నిలబెట్టేలా కూటమి పాలన

**- రాష్ట్రాన్ని అగ్రగామిగా చేసేందుకు సీఎం చంద్రబాబు పనిచేస్తున్నారు - ఎన్ని కుట్రలు ఎదురైనా ముందుకు సాగుతున్నారు - సంక్షేమం, అభివృద్ధి, సుపరిపాలన అనే మూడు ఆయుధాలతో ముందుకు సాగుతున్నారు - సూపర్ సిక్స్ పథకాలతో ప్రజల జీవితాల్లో కనిపిస్తున్న మార్పులు - మహిళల ఆత్మ గౌరవాన్ని పెంచిన ప్రభుత్వమిది - ఇది మాటల ప్రభుత్వం కాదు... చేతల ప్రభుత్వం - గవర్నర్ ప్రసంగంపై ధన్యవాద తీర్మానం సందర్భంగా ఎమ్మెల్యే ప్రశాంతమ్మ**



**నెల్లూరు, (రాజధాని వార్తలు):** రాష్ట్ర సమగ్రాభివృద్ధే ధ్యేయంగా ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ఆధ్వర్యంలో కూటమి ప్రభుత్వం పాలన సాగిస్తోందని కోవూరు నియోజకవర్గ ఎమ్మెల్యే వేమిరెడ్డి ప్రశాంతిరెడ్డి అన్నారు. గవర్నర్ ప్రసంగంపై గురువారం అసెంబ్లీలో జరిగిన చర్చ సందర్భంగా ఆమె కూటమి ప్రభుత్వ పాలనపై మాట్లాడారు. సూపర్ సిక్స్ పథకాలు అమలుతో జరుగుతున్న లబ్ధిని వివరించారు. గవర్నర్ 20 నెలల కూటమి పాలనలో రాష్ట్రం సాధించిన అభివృద్ధిని ప్రజల ముందుంచినందుకు ధన్యవాదాలు తెలిపారు. ఆంధ్రప్రదేశ్ మళ్లీ నిలబడిందని, మళ్లీ అభివృద్ధిలో పరుగులు పెడుతోందన్నారు. గత పాలనలో అయిన గాయాలకు మందు పెట్టి, సంక్షేమం, అభివృద్ధి, సుపరిపాలన అనే మూడు ఆయుధాలతో రాష్ట్రాన్ని మళ్లీ గాడిలో పెట్టే పని చేపట్టిందన్నారు. ఎన్నో అడ్డంకులు, కుట్రలు ఎదురైనా, రాష్ట్ర బ్రాండ్‌ను మళ్లీ నిలబెట్టి, ప్రజల నమ్మకాన్ని తిరిగి గెలుచుకుంటూ స్వర్ణాంధ్ర విజన్ 2047 ద్వారా తలసరి ఆదాయం రూ. 55 లక్షల పెంపునకు బాటలు వేస్తోందని చెప్పారు. కూటమి ప్రభుత్వం 20 నెలల్లోనే సూపర్ సిక్స్ హామీలు 90% అమలు చేసి స్వర్ణాంధ్ర సాధన దిశగా ముందుకెళుతోందని, సూపర్ సిక్స్ పథకాలతో ప్రజల జీవితాల్లో స్పష్టమైన మార్పులు కనిపిస్తున్నాయని చెప్పారు. తల్లికి వందనం పథకం ద్వారా ఒక ఇంట్లో ఎంతమంది పిల్లలు ఉంటే అంతమందికీ తల్లికి వందనం వర్తింపజేయడం కూటమి ప్రభుత్వానికే సాధ్యమైందన్నారు. రాష్ట్రంలో 67 లక్షల మంది తల్లుల ఖాతాల్లో రూ.10,090 కోట్లు నేరుగా జమ చేసి లక్షలాదిమంది విద్యార్థులకు చదువుకు అండగా నిలిచిందన్నారు. స్త్రీ శక్తి కార్యక్రమం ద్వారా మహిళల జీవితాల్లో పెను మార్పులు వచ్చాయన్నారు. గతంలో చాలామంది మహిళలు రోజువారీ పనులకు వేళ్లేందుకు రోజూ బస్సు చార్జీల కోసం ఆలోచించేవారని, నెలకు వెయ్యి, 2 వేలు ఖర్చు అయ్యేదన్నారు. ఇప్పుడు ఫ్రీ బస్సుతో మహిళా సాధికారతకు పెద్దపీట వేశారన్నారు. దీపం పథకం ద్వారా మహిళలకు తొలిసారి గ్యాస్ కనెక్షన్లు పరిచయం చేసిన సీఎం.. ఇప్పుడు దీపం 2 ద్వారా ఏడాదికి మూడు ఉచిత గ్యాస్ సిలిండర్లు అందజేస్తున్నారన్నారు. ఇప్పటి వరకు 3.64 కోట్ల సిలిండర్లు పంపిణీ చేశారన్నారు. రైతన్న సంక్షేమమే రాష్ట్ర అభివృద్ధికి పునాది అని కూటమి ప్రభుత్వం నిరూపిస్తోందని, రాష్ట్రంలో 46 లక్షల మంది రైతులకు రెండు విడతల్లో రూ.6,310 కోట్లు నేరుగా ఖాతాల్లో జమ చేసి ఆదుకుందన్నారు. ఎన్టీఆర్ భరోసా పథకం కింద అర్హులైన ప్రతి ఒక్కరికీ ఇంటి వద్దే పింఛన్లు అందిస్తూ టెన్షన్ లేకుండా చేశారని ఎమ్మెల్యే ప్రశాంతమ్మ అన్నారు. ఒకవేళ 1వ తేదీ ఆదివారం లేదా సెలవు అయితే 31వ తేదీనే ప్రతి గడపకు వెళ్లి పింఛన్ పంపిణీ చేస్తుండటం గర్వకారణమన్నారు. ప్రతినెల 63 లక్షల మందికి భరోసా ఇస్తూ ప్రతి ఇంటి పెద్ద కొడుకులా ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు బాధ్యతగా దీన్ని నెరవేరుస్తున్నారని చెప్పారు. యువతకు ప్రాధాన్యత ఇస్తూ సీఎం చంద్రబాబు మెగా డీఎస్సీపై తొలి సంతకం చేశారన్నారు. యువగళం పాదయాత్రలో యువ నాయకులు నారా లోకేష్ యువతకు ఇచ్చిన హామీ మేరకు... 15,941 టీచర్ పోస్టుల భర్తీ చేసి, విద్యా వ్యవస్థకు బలమందించారన్నారు. 5,757 కానిస్టేబుళ్ల నియామకం చేశారన్నారు. రూ.21 లక్షల కోట్ల పెట్టుబడులను రాష్ట్రానికి ఆకర్షించి, 25 లక్షల ఉద్యోగ, ఉపాధి అవకాశాలకు మార్గం తెరిచారని గుర్తు చేశారు. ఉప ముఖ్యమంత్రి పవన్ కల్యాణ్ గ్రామీణాభివృద్ధికి గతంలో ఎవరూ చేయని విధంగా పనిచేస్తున్నారని, రాష్ట్రమంతటా ఒకే రోజు 13,326 గ్రామ సభలు నిర్వహించి దాదాపు 3 వేల పనులను చేపట్టారన్నారు. ప్రస్తుతం ఏ గ్రామంలో చూసినా డ్రైనేజీ, రోడ్లు, కరెంటు వంటి మౌలిక సదుపాయాలు ఏర్పాటు అవుతున్నాయంటే అది పవన్ కల్యాణ్ చొరవేనన్నారు. పల్లెపండుగ-1 ద్వారా గ్రామాల్లో 4,000 కి.మీ. రోడ్ల నిర్మాణం చేస్తున్నారని, రూ.1,000 కోట్లతో రోడ్ల మరమ్మతులు, మరో రూ.3,000 కోట్లతో నూతన రహదారుల నిర్మాణం చేపట్టారన్నారు. పల్లె పండగ 2.0 లో రెండింతల అభివృద్ధికి శ్రీకారం చుట్టిన పవన్ కల్యాణ్. 13,326 గ్రామ పంచాయతీల పరిధిలో రూ.6,787 కోట్ల వ్యయంతో 53,382 అభివృద్ధి పనులు చేపట్టారని గుర్తు చేశారు. కూటమి ప్రభుత్వం చేతల ప్రభుత్వమని, ఆంధ్రప్రదేశ్‌ను మళ్లీ నిలబెట్టే దిశగా, ప్రజల ఆశలకు రూపం ఇచ్చే దిశగా, సూపర్ సిక్స్‌తో సూపర్ హిట్ పాలన అందిస్తూ, పెట్టుబడులతో రాష్ట్రాన్ని అభివృద్ధి దిశగా పరుగులు పెట్టిస్తున్నారని, ఈ సందర్భంగా సీఎం చంద్రబాబు నాయుడుకి ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు.

# “తిరుమల లడ్డుపై చంద్రబాబు దుష్ప్రచారం - కాకాణి”









**నెల్లూరు, (రాజధాని వార్తలు):** నెల్లూరు జిల్లా సర్వేపల్లి నియోజకవర్గం, పొదలకూరు మండలం, బ్రాహ్మణపల్లి గ్రామంలో పర్యటించిన మాజీ మంత్రి వర్యులు మరియు వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ జిల్లా అధ్యక్షులు కాకాణి గోవర్ధన్ రెడ్డి. తిరుమల లడ్డు విషయంలో ముఖ్యమంత్రి వ్యాఖ్యలు వెంకటేశ్వర స్వామి ప్రతిష్టను దెబ్బతీస్తున్నాయంటూ కాకాణి ఎదుట ఆవేదన వ్యక్తం చేసిన ప్రజలు. చంద్రబాబు వ్యాఖ్యలు వెంకన్న భక్తుల మనోభావాలను దెబ్బతీశాయంటూ మండిపడ్డ స్థానికులు. కూటమి ప్రభుత్వంలో దుష్ప్రచారాలు తప్ప, ప్రజలకు వరగబెట్టింది ఏమీ లేదంటూ, కాకాణి ఎదుట వాపోయిన రైతులు. వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు రావుల చిన అంకయ్య గౌడ్ పెద్దకర్మకు హాజరైన కాకాణి. గ్రామాలలో ఎక్కడ పర్యటిస్తున్నా అతి పవిత్రమైన తిరుమల లడ్డు ప్రసాదంపై చంద్రబాబు వ్యాఖ్యలను ప్రజలు అసహ్యించుకుంటున్నారు. చంద్రబాబు రాజకీయ ప్రయోజనాన్ని ఆశించి, తిరుమల ప్రసాదంపై విద్వేషపూరితమైన మాటలు మాట్లాడడాన్ని భక్తులు సహించలేక పోతున్నారు. భక్తుల మనోవేదనను అర్థం చేసుకోకుండా చంద్రబాబు రాజకీయ లబ్ధి కోసం, వెంకటేశ్వర స్వామి ప్రసాదం, “లడ్డుపై” అనుచిత వ్యాఖ్యలు కొనసాగించడం దారుణం. చంద్రబాబు చెప్పిన జంతు కొవ్వు లడ్డు ప్రసాదంలో లేకపోవడంతో అసహనం పెరిగి, బాత్రూం రసాయనాలు వాడారని చంద్రబాబు మాట్లాడడాన్ని తెలుగుదేశం పార్టీ నాయకులే ఛీ కొడుతున్నారు. చంద్రబాబు చేసిన పాపాలన్నీ తనకే శాపాలుగా మారడంతో, ఆ పాపాలను వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీకి రుద్దడానికి, చంద్రబాబు, పవన్ కళ్యాణ్, లోకేష్, మంత్రులు, నానా తంటాలు పడుతున్నారు. వెంకటేశ్వర స్వామి సాక్షాత్తు తాను ఉన్నానని నిరూపించి, చంద్రబాబు కుట్రను బద్దలు చేశాడు. చంద్రబాబు ప్రభుత్వం దుష్ప్రచారాలు చేస్తూ, ఇతరులపై నిందలు వేస్తూ, కాలయాపన చేయడం తప్ప ప్రజలను పట్టించుకోవడం లేదు. శ్రీశైలం మల్లన్న ను దర్శించుకోవడానికి ఎంతో నిష్టతో వెళ్లిన శివ స్వాములపై పోలీసుల లాఠీచార్జి హేయమైన చర్య. చంద్రబాబు దేవాలయాల పట్ల, భక్తుల పట్ల, అనుచితంగా ప్రవర్తిస్తుంటే, దానికి తోడుగా సోమిరెడ్డిలాంటి నాయకులు వెంకటాచలం మండలం, కాకుటూరు శివాలయం భూములను కోటి రూపాయలకు అమ్మేసి, సొమ్ములు జేబులో వేసుకున్నాడు. ఆవు పొలాన మేస్తే, దూడ గట్టున మేస్తుందా అన్న చందంగా, సోమిరెడ్డి వ్యవహారం తయారైంది. చంద్రబాబు పాలనలో దేవుళ్లకు, దేవుళ్ళ ఆస్తులకు, దేవాలయాల పవిత్రతకు, తీవ్రమైన అ ప్రతిష్ట కలిగే విధంగా కూటమి ప్రభుత్వం పరిపాలన సాగిస్తుంది. చంద్రబాబు ప్రభుత్వంలో అవినీతి, అక్రమాలు అన్యాయాలు, దేవాలయాలపై దాడులు తప్ప, ప్రజల అభివృద్ధి, సంక్షేమం పట్టించుకోవడం లేదు. గ్రామాలలో తిరిగితే రైతుల గోడు చూస్తే, హృదయ విధారకంగా ఉంది. చంద్రబాబు అనేక రకాల హామీలు ఇచ్చి, అధికారంలోకి వచ్చి, అన్ని వర్గాల ప్రజలను నిట్ట నిలువునా మోసం చేశాడు. జగన్మోహన్ రెడ్డి పాలనలో దేవాలయాల నిర్వహణ ఎంతో పవిత్రంగా, ప్రతిష్టాత్మకంగా నిర్వహించే విధంగా చర్యలు చేపట్టారు. చంద్రబాబు ఇప్పటికైనా బుద్ధి తెచ్చుకొని ఇతరులపై అబాండాలు వేయడం మాని ఉన్న కొద్దిపాటి సమయంలో ప్రజల బాగోగుల గురించి పట్టించుకుంటే మంచిదని హితవు చెబుతున్నాం.

# హరినాథపురం బ్రహ్మేశ్వరాలయంలో వైభవంగా ప్రారంభమైన మహా శివరాత్రి బ్రహ్మోత్సవాలు

**- గోడపత్రికను ఆవిష్కరించిన వేమిరెడ్డి విజయభాస్కర్ రెడ్డి కమిటీ సభ్యులు**





**నెల్లూరు, (రాజధాని వార్తలు):** నగరంలోని స్థానిక హరినాధపురం, బలరాం నగర్ నందుగల శ్రీ వరసిద్ధి వినాయక సుబ్రహ్మణ్యేశ్వర పార్వతీ సమేత శ్రీ బ్రహ్మేశ్వరాలయంలో ఈనెల 15న మహాశివ రాత్రి పర్వదినాన్ని పురస్కరించుకొని సప్తమ వార్షిక బ్రహ్మోత్సవాలను అత్యంత వైభవోపేతంగా నిర్వహించనున్నామని నారాయణ విద్యాసంస్థల జనరల్ మేనేజర్ వేమిరెడ్డి విజయభాస్కర్ రెడ్డి తెలిపారు. గురువారం ఆలయ కమిటీ నిర్వాహకులు, అర్చక స్వాములు, దాతలతో కలిసి ఆయన విలేకరుల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా వేమిరెడ్డి మాట్లాడుతూ దాతలు, స్థానిక కార్పొరేటర్ల సహకారంతో 2018లో శ్రీ వరసిద్ధి వినాయక సుబ్రహ్మణ్యేశ్వర పార్వతీ సమేత బ్రహ్మేశ్వరాలయాన్ని ఈ ప్రాంతంలో నిర్మించడం జరిగిందన్నారు. ఆలయంలో ప్రతి రోజు నిత్య కైంకర్యాలతో పాటు మహాశివరాత్రి పర్వదినాన్ని పురస్కరించుకుని బ్రహ్మోత్సవాలను గత ఏడేళ్లుగా క్రమం తప్పకుండా నిర్వహిస్తున్నామన్నారు. అలాగే ఈ ఏడాది సప్తమ వార్షికోత్సవం సందర్భంగా తొలిరోజైనా గురువారం నాడు మహాగణపతి పూజ, పుణ్యాహవాచనం, గోపూజ, అఖండ స్థాపన, అంకురార్పణ, వాస్తు హోమం తదితర క్రతువులను శాస్త్రోక్తంగా నిర్వహించడం జరిగిందన్నారు. సాయంత్రం 7 గంటలకు స్వామి వారు సింహ వాహనంపై మాడవీధుల్లో పల్లకి సేవలో దర్శనమిస్తారన్నారు. 13వ తారీకు శుక్రవారం ధ్వజారోహణ, కలిశ స్థాపన, గణపతి నవగ్రహ నాగదేవత సహిత సుబ్రహ్మణ్య హోమాలు నిర్వహించనున్నామన్నారు. అలాగే 14వ తారీకు శనివారం పవిత్రోత్సవాలు, దేవతాభిషేకం సాయంత్రం స్వామివారికి నందీశ్వరునికి ఏకకాలంలో నిర్వహించే ప్రదోషకాల రుద్రాభిషేకం నిర్వహించనున్నామన్నారు. ఇక 15వ తారీకు ఆదివారం స్వామివారికి ప్రాతకాల విశేష అభిషేకాలు, దివ్యదర్శనం లింగోద్భావకాల అభిషేకం బస్మాభిషేకం నగరోత్సవ కార్యక్రమాలను అత్యంత వైభవంగా నిర్వహించేందుకు ఏర్పాట్లు చేశామన్నారు. 16వ తారీకు సోమవారం ఉదయం స్వామివారికి బిల్వార్చన, మధ్యాహ్నం అన్న ప్రసాద వితరణ సాయంత్రం అంగరంగ వైభవంగా స్వామివారి కళ్యాణ మహోత్సవాలను నిర్వహించనున్నామని, రాత్రి ఆదిదంపతులు గజ వాహనంపై నగర ఉత్సవ కార్యక్రమాన్ని కన్నుల పండుగ నిర్వహించేందుకు సంకల్పించడం జరిగిందన్నారు. నగర నలు మూలల నుండి భక్తులు వేలాదిగా తరలివచ్చి స్వామివారి కృపా కటాక్షాలకు పాత్రులు కావాలని ఆయన కోరారు. అనంతరం నిర్వాహకులు దాతలతో కలిసి బ్రహ్మోత్సవాల గోడపత్రికను ఆవిష్కరించారు.

# రైతులు ప్రకృతి వ్యవసాయంపై మొగ్గు చూపాలి





**తిరుపతి, (రాజధాని వార్తలు):** రైతులు ప్రకృతి వ్యవసాయంపై మొగ్గు చూపాలని జిల్లా కలెక్టర్ డా.ఎస్.వెంకటేశ్వర్ కోరారు. ఆచార్య ఎన్.జి.రంగా వ్యవసాయ విశ్వవిద్యాలయం తిరుపతి వారి ఆధ్వర్యంలో నిర్వహించిన కిసాన్ మేళా - సమగ్ర వ్యవసాయం కార్యక్రమంలో ఆచార్య ఎన్.జి.రంగా వ్యవసాయ విశ్వవిద్యాలయం ఉపకులపతి డా.శారద జయలక్ష్మి దేవ, వ్యవసాయ శాస్త్రవేత్తలతో కలసి జిల్లా కలెక్టర్ డా.ఎస్.వెంకటేశ్వర్ పాల్గొని వ్యవసాయ మరియు అనుబంధ శాఖలు ఏర్పాటు చేసిన వివిధ స్టాళ్లను పరిశీలించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ కిసాన్ మేళా - సమగ్ర వ్యవసాయం కార్యక్రమంలో, రైతులు విత్తనం వేయడం నుండి కోత దాకా సంప్రదాయ పద్ధతులకే పరిమితం కాకుండా సాంకేతిక పరిజ్ఞానం వినియోగం, రైతు ఉత్పత్తిదారుల సంస్థలు, రైతు సం ఘాలు ద్వారా సమిష్టిగా వ్యవసాయం చేస్తే ఆదాయం పెరగడంతో పాటు పెట్టుబడి ఖర్చులు తగ్గుతాయని తెలిపారు. 10-15 మంది రైతులు కలసి సాగు, కొనుగోలు, మార్కెటింగ్ నిర్వహిస్తే లాభదాయకత పెరుగుతుందని సూచించారు. ప్రభుత్వం రైతుల సంక్షేమం కోసం అమలు చేస్తున్న “అన్నదాత సుఖీభవ” వంటి పథకాల ద్వారా కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల నుంచి సంవత్సరానికి సుమారు 20,000 నేరుగా రైతుల ఖాతాల్లో జమ అవుతున్నాయని తెలిపారు. అలాగే మైక్రో ఇరిగేషన్ పరికరాలు, వ్యవసాయ యాంత్రీకరణ సాధనాలు, రుణ సౌకర్యాలు తదితర మద్దతు కార్యక్రమాల ద్వారా ప్రభుత్వం రైతులకు వెన్నుదన్నుగా నిలుస్తోందన్నారు. రైతులు ఇతరులు ఏమి పండిస్తున్నారో అనుసరించడం కాకుండా వ్యవసాయ అధికారులను, శాస్త్రవేత్తలను సంప్రదించి శాస్త్రీయ పద్ధతులను అవలంబించాలి అని సూచించారు. గతంలో అనుభవించిన పంట నష్టాల ఉదాహ రణలను ప్రస్తావిస్తూ, సరైన సలహాలు తీసుకోకపోతే ఆర్థిక ఇబ్బందులు ఎదురయ్యే అవకాశం ఉందని హెచ్చరించారు. ప్రస్తుతం ప్రభుత్వం మరియు అధికారులు గ్రామాలకే చేరుకుని అవగాహన కార్యక్రమాలు నిర్వహిస్తున్నందున రైతులు వాటిని సద్వినియోగం చేసుకోవాలని పిలుపునిచ్చారు. రైతులు పంటల వైవిధ్యీకరణ వైపు దృష్టి సారించి, సహజ వ్యవసాయం పద్ధతులను ప్రోత్సహించాలని సూచించారు. అధిక ఎరువుల వినియోగం వల్ల ఖర్చులు పెరగడం, భూసారం తగ్గిపోవడం, దిగుబడి తగ్గే ప్రమాదం ఉందని పేర్కొంటూ యూరియా వినియోగాన్ని నియంత్రించాలని కోరారు. పశుసంపద ఉన్న రైతులు సహజ వ్యవసాయానికి మారితే దీర్ఘకాలంలో లాభదాయకమని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఏర్పాటు చేసిన స్టాళ్ల ద్వారా శాస్త్రవేత్తలు, సిబ్బంది రైతులకు ఆధునిక సాంకేతికతలు, కొత్త పంట రకాలపై వివరాలు అందించారు. ప్రైవేట్ సంస్థలు, విద్యార్థులు, అధికారులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో ఎన్.జి.రంగా విశ్వవిద్యాలయం శాస్త్రవేత్తలు, అధికారులు వి, సత్యనారాయణ దామోదర్ నాయుడు, శివ నారాయణ, గోవిందరాజులు శ్రీకాళహస్తి వ్యవసాయ మార్కెట్ యార్డ్ చైర్మన్ చెంచయ్య చౌదరి వివిధ జిల్లాల నుండి వ్యవసాయ ఉద్యానవన శాఖ అనుబంధ సంస్థల ప్రతినిధులు, అధికారులు,విద్యార్థులు, పెద్దఎత్తున రైతు సంఘ నాయకులు రైతులు ఎన్జీరంగా విశ్వవిద్యాలయం సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# సంపాదకీయం

## అసోంలో హిమంత హాలాహలం

సోషల్ మీడియా వివేక రాహిత్య ప్రమాణాల ప్రకారం చూసినా భారతీయ జనతా పార్టీ అసోం శాఖ ఎక్స్ హ్యాండిల్‌లో పోస్ట్ చేసిన ఓ వీడియో నాగరిక విలువల మరింత భ్రష్టత్వానికి అద్దం పట్టింది. ఇరవై నాలుగు గంటల వ్యవధిలోనే తొలగించివేసిన ఆ వీడియోలో అసోం ముఖ్యమంత్రి హిమంత బిశ్వశర్మ ఇద్దరు వ్యక్తుల (ఒకరు చిన్న టోపీ ధరించిన వ్యక్తి కాగా మరొకరు నిండు గడ్డంతో ఉన్న వ్యక్తి)పై ఎయిర్ రైఫిల్‌ను పాయింట్ బ్లాంక్ రేంజ్‌లో గురి పెట్టి ఉన్న దృశ్యం కనిపిస్తుంది. బంగ్లాదేశీ ముస్లిం వలసకారులకు వ్యతిరేకంగాను, అసోం ప్రజల అస్తిత్వాన్ని కాపాడడమే లక్ష్యంగా ఆ వీడియోను రూపొందించినట్టు చెబుతున్నారు. అయితే అందులోని హింసాత్మక మతతత్వ దృశ్యాలను గమనిస్తే అంతకంటే కక్షపూరిత ప్రవర్తన మరొకటి ఉండదని స్పష్టమవుతుంది. ఒక రాష్ట్ర ముఖ్యమంత్రి, రాజ్యాంగబద్ధంగా ఎన్నికైన నాయకుడు ముస్లింలపై తుపాకీ గురి పెట్టడమనేది రాజ్యాంగ బాధ్యతల ఉల్లంఘనకు ఒక భయంకర ఉదాహరణ. జిత్తులమారి నాయకుడు అయిన హిమంత అటువంటి వీడియో ఉన్న విషయం తన దృష్టికి రాలేదని అన్నారు. ఆయన వాదాన్ని అంగీకరించేవారు బహుశా ఎవరూ ఉండరు. బీజేపీ అసోం విభాగం స్వయంగా సామాజిక మాధ్యమాలలో పోస్ట్ చేసిన వీడియో అది. సోషల్ మీడియాలో వైరల్ అయిన ఆ వీడియోను తొలగించే సమయానికి దాన్ని పదిలక్షల మందికి పైగా వీక్షించారు. హిమంత రాజకీయ వైఖరులు తెలిసినవారు ఆ వీడియో గురించి ఆశ్చర్యపోరు. ఇప్పటికి చాలా నెలలుగా 'మియా' (అసోంలో బెంగాలీ మాట్లాడే ముస్లింల గురించి మొరటుగా ప్రస్తావించే పదమది) లకు వ్యతిరేకంగా జరుగుతున్న ఒక విషపూరిత ప్రచారానికి హిమంత నాయకత్వం వహిస్తున్నారు. ఆర్థిక కార్యకలాపాల నుంచి 'మియా'లను బహిష్కరించాలని కూడా ఆయన పిలుపునిచ్చారు. దుకాణదారులు, కూరగాయల విక్రేతలు, ఆటో రిక్షా డ్రైవర్లు మొదలైన వారందరినీ ఆర్థిక జీవనం నుంచి బహిష్కరించాలని ఆయన నిక్కచ్చిగా చెబుతున్నారు. ఇటువంటి వైఖరిని అనుసరిస్తున్నందుకు ఆయనేమీ విచారం వ్యక్తం చేయలేదు. ఎటువంటి సంజాయిషీలు ఇవ్వలేదు. అసోం సాంస్కృతిక-నాగరికతా విలువలను సంరక్షించుకునేందుకు 'మియా'ల బహిష్కరణ తప్పనిసరి అని ఆయన గట్టిగా వాదిస్తున్నారు. ముస్లింలను నిందిస్తూ తాను నిరంతరమూ చేస్తోన్న వ్యాఖ్యలు, ప్రకటనలు మొదలైనవి ఎన్నికలలో లబ్ధి చేకూరుస్తాయని హిమంత విశ్వసిస్తున్నట్టుగా కనిపిస్తోంది. అధికార దుర్వినియోగంతో ముఖ్యమంత్రి, ఆయన కుటుంబమూ అపరిమితమైన ఆస్తులు సమకూర్చుకున్నారని కాంగ్రెస్ పార్టీ తీవ్ర ఆరోపణలు చేస్తోంది. హిమంత రెచ్చగొడుతున్న మతతత్వ భావోద్రేకాలు ఆ ఆరోపణల నుంచి ప్రజల దృష్టిని మళ్లించడమే కాకుండా, వారి మధ్య మతపరమైన విభేదాలనూ సృష్టిస్తున్నాయి. 'బయటి వ్యక్తి'పై ఆగ్రహం, అసహ్యం అసోం సామాజిక జీవన రంగాలలో దశాబ్దాల నుంచీ భాగంగా ఉంటూ వస్తోంది. తమ గడ్డపై తమ సంఖ్య తగ్గిపోతుండడం, బెంగాలీ భాష మాట్లాడేవారి సంఖ్య పెరిగిపోతూ, తమపై వారు ఆధిపత్యం చలాయించడాన్ని అస్సామీ భాష మాట్లాడే ప్రజలు సహజంగానే సహించలేకపోతున్నారు. వారి నిరసనలకు తనను తాను ఒక లౌడ్ స్పీకర్‌గా నిలుపుకోవడంలో హిమంత సఫలమయ్యారు. అసోం జనాభాలో ముస్లింలు 38 శాతం మంది ఉన్నారు. ఈ కారణంగా జనాభాపరమైన మార్పులు, అస్సామీ సంస్కృతి మనుగడకు ఎదురవుతున్న సవాళ్ల విషయమై నిజమైన, ఊహాత్మక భయాందోళనలను రెచ్చగొట్టడం చాలా సులువు. ఈ కారణంగానే సామాజిక మాధ్యమాలలో ప్రత్యక్షమైన ఆ విద్వేషపూరిత వీడియో సందేశం తీవ్ర స్థాయిలో సమస్యాత్మకమైంది. అసోం వెలుపల విద్వేష ప్రసంగంగా పరిగణన అవుతున్నది అసోంలో మాత్రం ఆ గడ్డ ప్రజల చారిత్రక, భాషాపరమైన, సాంస్కృతిక, ఆర్థిక హక్కులను కాపాడేందుకు ఉద్దేశించినది అవుతున్నది. ప్రస్తావిత వీడియో మైనారిటీలకు వ్యతిరేకంగా ఆగ్రహాన్ని రెచ్చగొట్టేదిగా కాకుండా నిత్య జీవితంలో రోజువారీ అనుభవాల ఆధారంగా ఏర్పడే రాజకీయ అవగాహనను ప్రతిబింబించేదిగా సమర్థనీయమవుతున్నది. 2002లో గుజరాత్ అల్లర్లను గుజరాతీ అస్మిత (ఆత్మగౌరవం)ను రక్షించేందుకు చెలరేగినవిగా అప్పటి ముఖ్యమంత్రి నరేంద్ర మోదీ సమర్థించారు. ఇప్పుడు అసోం పరిణామాలలోనూ అటువంటి వైఖరే వ్యక్తమవుతోంది. అస్సామీ భాషా సంస్కృతులను సంరక్షించేందుకు రాజకీయ స్థాయిలో జరుగుతున్న ప్రయత్నాలలో భాగమే ఆ పరిణామాలు. మరి ఆ వివాదాస్పద వీడియో వ్యవహారంపై బీజేపీ జాతీయ నాయకత్వం మౌనం వహించడంలో ఆశ్చర్యమేమీ లేదు. అంతర్జాతీయంగా మద్దతు పొందేందుకు 'సబ్కా సాథ్, సబ్కా వికాస్, సబ్కా విశ్వాస్' అనే నినాదం ఉపయోగపడవచ్చుగానీ ఎన్నికలు జరగనున్న అసోంలో రాజకీయ లబ్ధిని సమకూర్చుకునేందుకే మతతత్వ భావోద్రేకాలను రెచ్చగొట్టడం అనివార్యమవుతోంది. కనుకనే ప్రధానమంత్రి నరేంద్ర మోదీ, కేంద్ర హోం మంత్రి అమిత్ షా అసోంను సందర్శించిన ప్రతిసారీ 'అక్రమ చొరబాటుదారుల' గురించి ఆ రాష్ట్ర ప్రజలను హెచ్చరిస్తూ ఉంటారు. అంతర్జాతీయ సరిహద్దుల వద్ద కాపలా ఉండేది కేంద్ర బలగాలే అన్న వాస్తవాన్ని బీజేపీ నాయకులు ఉద్దేశపూర్వకంగా విస్మరిస్తారు. లౌకికవాద రాజకీయ నాయకులు సైతం మెజారిటీవాద రాజకీయాల ప్రాబల్యానికి తలొగ్గక తప్పలేదు. ఆ వివాదాస్పద వీడియోకు బాధ్యులైనవారిపై కఠిన చర్యలు చేపట్టాలని కోరుతూ ప్రజాస్వామిక చైతన్యశీలురు అయిన పౌరులు కొంత మంది సుప్రీంకోర్టులో ప్రజాహిత వ్యాజ్యం నొకదాన్ని దాఖలు చేశారు. అయితే రాజకీయ వర్గాలలో హిమంత మతతత్వ రాజకీయాల నెదుర్కొనేందుకు సంకోచిస్తున్నారు.

# జీవీఎంసీని సందర్శించిన ఇండోర్ మున్సిపల్ కార్పొరేషన్ కౌన్సిలర్లు

**- విశాఖ నగర అందాలు ఆకట్టుకుంటున్నాయి - జీవీఎంసీ వేస్ట్ టు ఎనర్జీ ప్లాంట్, సోలార్ ప్లాంట్, నీటి శుద్ధి ప్లాంట్ నిర్వహణలు ప్రశంసనీయం - జీవీఎంసీ యంత్రాంగాన్ని ప్రశంసించిన ఇండోర్ మున్సిపల్ కౌన్సిలర్లు**



**విశాఖపట్నం, (రాజధాని వార్తలు):** మహా విశాఖపట్నం నగరపాలక సంస్థ ప్రధాన కార్యాలయాన్ని ఇండోర్ మున్సిపల్ కార్పొరేషన్ 25 మంది కౌన్సిలర్లు గురువారం సందర్శించారు. ఈ సందర్భంగా జీవీఎంసీ అదనపు కమిషనర్లు పీఎం సత్యవేణి, పి.నల్లనయ్య, డివి రమణమూర్తి,ప్రధాన వైద్యాధికారి డాక్టర్ ఈ ఎన్ వి నరేష్ కుమార్‌లు ఇండోర్ మున్సిపల్ కౌన్సిలర్లతో సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో జీవీఎంసీ అదనపు కమిషనర్లు, అధికారులు విశాఖ నగర పరిశుభ్రత దిశగా జీవీఎంసీ చేపట్టిన పారిశుద్ధ్య విభాగం పారిశుద్ధ్య కార్మికుల పనితీరును, వ్యర్థాల సేకరణ, తరలింపు, క్లోజ్డ్ కాంపాక్టర్ సిస్టం ట్రాన్స్పోర్టేషన్, గార్బేజ్ ట్రాన్స్ఫర్ స్టేషనులు, వేస్ట్ ఎనర్జీ ప్లాంట్ నిర్వహణ, ప్రజలకు అందించు నీటి సరఫరా వ్యవస్థ, నిర్వహణ, స్వర్ణ ఆంధ్ర స్వచ్ఛ ఆంధ్ర కార్యక్రమాలు, ట్రిబుల్ ఆర్ సెంటర్‌లు, సచివాలయాల వ్యవస్థ ద్వారా ప్రజలకు అందించే సేవలు, సోలార్ ప్లాంట్లు, నీటి శుద్ధి కేంద్రాల ద్వారా పరిశ్రమలకు అందించే నీటి సరఫరా, నగరంలో రోడ్ల విస్తరణ, అభివృద్ధి, ఎల్‌ఆర్ఎస్, బిపిఎస్ పథకాల అమలు తదితర అంశాలపై ఇండోర్ మున్సిపల్ కార్పొరేషన్ కౌన్సిలర్లకు పవర్ పాయింట్ ప్రజెంటేషన్ ద్వారా వివరించారు. ఇండోర్లో ఇంటింటి నుండి వ్యర్థాలు సేకరిం చే విధానంలో చెత్త సేకరణకు వీలుగా కంపార్ట్మెంట్ కలిగిన వాహనాలను రూపొందించడం అన్ని రాష్ట్రాలకు ఆదర్శనీయంగా ఇండోర్ మున్సిపల్ కార్పొరేషన్ నిలిచిందని జీవీఎంసీ అదనపు కమిషనర్ పి నల్లనయ్య ప్రశంసించారు. అనంతరం ఇండోర్ మున్సిపల్ కార్పొరేషన్ సీనియర్ కౌన్సిలర్లు సురేష్ తక్కల్కర్, కాంచన గిద్వానీ మాట్లాడుతూ విశాఖ నగర అందాలు, పరిశుభ్రత ఆకట్టుకున్నాయన్నారు. విశాఖ నగరంలో అతి తక్కువ సమయంలో వేస్ట్ టు ఎనర్జీ ప్లాంట్ నిర్వహణ అద్భుతంగా చేపడుతున్నారని, ల్యాండ్ బేస్డ్, ఫ్లోటింగ్ సోలార్ పవర్ ప్లాంట్‌లు ఆదర్శనీయంగా ఉన్నాయన్నారు. మురుగునీరును శుద్ధి చేసి పరిశ్రమలకు నీటిని సరఫరా చేసే ప్రక్రియ మరింత స్ఫూర్తిదాయకంగా ఉందని, విశాఖ నగరం ఎప్పుడు అన్ని రాష్ట్రాలకు సుందరీకరణతో ఆకట్టుకుంటుందని కొనియాడారు. ఇండోర్లో మున్సిపల్ కార్పొరేషన్ ప్రజల ఆరోగ్య పరిరక్షణ దిశగా సంజీవిని క్లినిక్లు, ప్రతి వార్డులో యోగా కేంద్రాలను నిర్వహిస్తుందన్నారు. చనిపోయిన వారి కుటుంబాలకు రెండు గంటల్లో డెత్ సర్టిఫికెట్లను ఇండోర్ మున్సిపల్ కార్పొరేషన్ అందిస్తుందన్నారు. ఇం డోర్ పచ్చదనం నిర్వహణలో దేశంలోనే ప్రథమంగా నిలిచేందుకు ప్రణాళికలు చేపడుతున్నామన్నారు.

ఇండోర్లో ప్రజల భాగస్వామ్యం, ప్రజాప్రతినిధుల సహకారం, అధికారులు, ఉద్యోగుల నిరంతర కృషితో ఇండోర్ మున్సిపల్ కార్పొరేషన్ స్వచ్ఛభారత్‌లో ప్రతి సంవత్సరం ఉత్తమ స్థానం పొందుతూ అన్ని రాష్ట్రాలకు ఆదర్శంగా, స్ఫూర్తిదాయ కంగా నిలుస్తుంది అన్నారు. అనంతరం జీవీఎంసీ అధికారులు, ఇండోర్ మున్సిపల్ కార్పొరేషన్ కౌన్సిలర్లు పరస్పరం జ్ఞాపికలను బహుకరించుకొని సత్కరించుకున్నారు. ఈ కార్యక్రమంలో యు సి డి పిఓ నాగార్జున ఇతర అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# మహా శివుని ఆశీస్సులు అందరిపై ఉండాలి

**- ప్రతి ఇంట్లో ఆధ్యాత్మికత వెల్లివిరియాలి - ప్రతి ఒక్కరికి మంచి జరగాలి**

**- 35వ వార్డులో శివరాత్రి జాతర ఖర్చుకు వాసుపల్లి రూ. 5000 విరాళం**



**విశాఖపట్నం, (రాజధాని వార్తలు):** అజ్ఞానాన్ని, చీకటిని పోగొట్టి, ఆధ్యాత్మిక జ్యోతిని వెలిగించే రాత్రి మహాశివరాత్రి అని విశాఖ దక్షిణ నియోజకవర్గం మాజీ ఎమ్మెల్యే వాసుపల్లి గణేష్ కుమార్ అన్నారు. భక్తులు నిద్రపోకుండా, రోజంతా ఉపవాసం ఉండి, రాత్రంతా శివ నామస్మరణతో గడుపుతారని పేర్కొన్నారు. ఇది మానసిక పరిశుద్ధతను ఇస్తుందనే నమ్మకం అందరిలో ఉందన్నారు. శివుడు జ్యోతిర్లింగ రూపంలో ఆవిర్భవించిన సమయంగా దీనిని పరిగణిస్తారని చెప్పారు. ఇది ప్రపంచవ్యాప్తంగా ఉన్న భక్తులు శివుడిని అత్యంత భక్తిశ్రద్ధలతో కొలిచే రోజన్నారు. ఆ రోజున లింగానికి బిల్వ పత్రాలతో పూజ చేయడం, శివాలయాలను దర్శించడం, శివ పురాణం వినడం చాలా విశేషమన్నారు. దక్షిణ నియోజకవర్గం 35వ వార్డు పండా వీధికి చెందిన అంబేద్కర్ సేవా సంఘానికి వాసుపల్లి గణేష్ కుమార్ రూ. 5000/- ల విరాళం అందజేశారు. ఆసీలమెట్ట కార్యాలయంలో గురువారం ఉదయం 35వ వార్డు అధ్యక్షుడు అలుపున కనక రెడ్డి సమక్షంలో సేవా సంఘం సభ్యులు వాసుపల్లి గణేష్ కుమార్‌ను మర్యాదపూర్వకంగా కలిశారు. మహాశివరాత్రి పండుగ మహోత్సవం పురస్కరించుకొని అగ్నిగుండం కార్యక్రమానికి వాసుపల్లి గణేష్ కుమార్ ని ఆహ్వానించారు. ఈ కార్యక్రమానికి సొంత నిధులతో ఐదు వేల రూపాయలు నగదును జాతర ఖర్చులకు గాను అందజేశారు.

ఈ సందర్భంగా వాసుపల్లి గణేష్ కుమార్ మాట్లా డుతూ భక్తి శ్రద్ధలతో ఆరాధిస్తూ మహా శివుని పండుగను వైభవం గా ప్రతి ఏటా నిర్వహిస్తున్న సంఘం సభ్యులకు తన సహకారం ఎప్పుడూ ఉంటుందన్నారు. సనాతన ధర్మాన్ని చాటి చెప్పే జాత రలు తరతరాలుగా కొనసాగిస్తూ వస్తున్న ఆచార సాంప్రదాయా లకు దక్షిణ నియోజకవర్గం పుట్టినిల్లు అన్నారు. అన్ని మతాలు కలిసి ఉండే పాత పట్టణం ప్రాచీన ప్రసిద్ధిగాంచిన నగరమని గుర్తు చేశారు. దక్షిణ నియోజకవర్గ ప్రజలకు, వైసిపి కుటుంబ సభ్యులకు, సీనియర్ నేతలకు ఈ సందర్భంగా శివరాత్రి శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో గంగాధర్, కమిటీ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

# జీవీఎంసీలో పలు విభాగాలను ఆకస్మిక తనిఖీ చేసిన కమిషనర్



**విశాఖపట్నం, (రాజధాని వార్తలు):** జీవీఎంసీ ప్రధాన కార్యాలయంలో పరిపాలన విభాగం, పలు విభాగాలను జీవీఎంసీ కమిషనర్ జీవీఎంసీ అదనపు కమిషనర్ ఎస్ఎస్ వర్మతో కలిసి గురువారం ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ ఆకస్మిక తనిఖీలో ముందుగా పరిపాలన విభాగంలో ఉద్యోగుల పనితీరును కమిషనర్ పరిశీలించి ఉద్యోగుల విధి విధానాలను అడిగి తెలుసుకున్నారు. ఉద్యోగులు పొందుపరుస్తున్న ఫైళ్లను కంప్యూటర్ ద్వారా పరిశీలించారు. వారి యొక్క విధులకు సంబంధించిన ప్రతి అంశాన్ని క్షుణ్ణంగా పరిశీలించారు. డిస్పాచ్ విధానం ఎలా ఉంది, ఏ ఏ అంశాలపై డ్రాఫ్ నోట్లను పొందుపరుస్తున్నారు,తపాళ్ల రిజిస్టర్లో ఇన్ వార్డ్,ఔట్ వార్డు అంశాలను ఎలా నమోదు చేస్తున్నారు, నిర్ణీత కాలంలో ఫైళ్లను పొందుపరుస్తున్నారా లేదా అనే అంశాలను పరిశీలిస్తూ పలుచోట్ల అధికంగా ఉన్న ఉద్యోగులను గమనించి పనులు అధికంగా ఉన్న సీట్ల వద్దకు మార్చాలని అదనపు కమిషనర్ కు కమిషనర్ ఆదేశించారు. విధి నిర్వహణలో ఉద్యోగులు చిత్తశుద్ధితో విధులు నిర్వహించాలని, అలసత్వం వహిస్తే సహించేది లేదని ఉద్యోగులకు కమిషనర్ ఆదేశించారు.

# మరిడమ్మ తల్లి గాజులు, చీరల ఆదాయం రూ. 30.19 లక్షలు



**పెద్దాపురం, (రాజధాని వార్తలు):** పెద్దాపురం పట్టణంలో కొలువై ఉన్న శ్రీ మరిడమ్మ అమ్మ వారి ఆలయంలో ఈ ఏడాది అమ్మవారికి భక్తులు సమర్పించిన గాజులు, చీరలు, రవికలు పొందే హక్కు, అమ్ముకొనే హక్కు (పట్టు చీరలతో సహా), నిర్వహించిన వేలంపాటలో ఆలయానికి రూ. 30,19,500 ఆధాయం లభించినట్టు ఆలయ కార్యనిర్వహణ అధికారి కె విజయలక్ష్మి చెప్పారు. ఈ ఏడాది ఆషాడ మాసం నుంచి వచ్చిన అమ్మవారి చీరలు, గాజులు, జాకెట్ ముక్కలకు వేలం పాటకు గత సంవత్సరం రూ.27,45,000, ఆధాయం రాగా ఈ సంవత్సరం 10 శాతం అదనంగా రూ. 30,19,500 పాడుకుని దక్కించుకున్నారు. గత సంవత్సరం పాట కంటే ఈ ఏడాది రూ. 2,81,000 అధికంగా దేవస్థానమునకు ఆదాయం వచ్చినట్టు ఆలయ అధికారిణి తెలిపారు. కాగా కోళ్లు, మేకలు, ఏనుపోతులు తీసుకొనే హక్కునకు, అమ్ముకునే హక్కునకు దరావత్తులు ఎవ్వరు కట్టనందున ఆ పాట వాయిదా వేసినట్టు తెలిపారు. ఈ వేలంపాటలో ఇంకా వెంకటేశ్వర స్వామి దేవస్థానం ఈవో కె జగదీశ్వరరావు, ఆలయ చైర్మన్ పర్యవేక్షణలో జరిగినట్టు అధికారిణి విజయలక్ష్మి చెప్పారు.

# పోరాటల ద్వారానే సమస్యల పరిష్కారం... పెద్దాపురంలో భారీ నిరసన




**పెద్దాపురం, (రాజధాని వార్తలు):** కార్మికుల పట్ల శాపంగా తీసుకువస్తున్న నాలుగు లేబర్ కోడ్లను రద్దు చేయాలని డిమాండ్ చేస్తూ దేశవ్యాప్తంగా కేంద్ర కార్మిక సంఘాలు ఇచ్చిన పిలుపులో భాగంగా పెద్దాపురం పట్టణంలో సిఐటి యు ఆధ్వర్యంలో సమ్మె విజయవంతంగా జరిగింది. పెద్దాపురం మున్సిపల్ సెంటర్లో సిఐటియు నాయకులు అధ్యక్షతన సమ్మె శిబిరం సభ జరిగింది. ఈ సభకు ముఖ్య అతిథిగా యుటిఎఫ్ పూర్వ రాష్ట్ర కార్యదర్శి జి ప్రభాకర్ వర్మ పాల్గొని ప్రసంగించారు. లేబర్ కోడ్ల వల్ల కార్మిక వర్గం కట్టు బానిసలుగా మారుతుందని తెలిపారు. పని గంటల పెంపు కనీస వేతనాలు తగ్గింపు, కనీస సౌకర్యాలు ఏమిటో ఈ లేబర్ కోడ్ల వల్ల కార్మిక వర్గం అవస్థలు పడే పరిస్థితి ఏర్పడుతుందన్నారు. కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు ప్రజలకు అవసరమైన సౌకర్యాలు కల్పించడంలో పూర్తిగా విఫలమైందన్నారు. పోరాటాల ద్వారానే హక్కులను సాధించుకోగలమని, వాటిని నిలుపుకోగలమని తెలిపారు. ఎల్ఐసి ఎంప్లాయిస్ యూనియన్ బేస్ కార్యదర్శి రామకృష్ణ, యుటిఎఫ్ జిల్లా కార్యదర్శి ఎం ఎస్ సి మూర్తి, రైతు కూలీ సంఘం నాయకులు కర్నాకుల రామలింగేశ్వరరావు, సిపిఎం నాయకులు నేలపాల సూరిబాబు మద్దతు తెలిపారు. ఏపీ అంగ న్వాడీ వర్కర్స్ యూనియన్ ప్రాజెక్ట్ అధ్యక్షురాలు టి ఎల్ పద్మ, ఆశ వర్కర్స్ యూనియన్ నాయకులు వరలక్ష్మి, ప్రైవేట్ ఎలిక్ట్రికల్ వర్కర్స్ యూనియన్ అధ్యక్షులు చింతల సత్యనారాయణ, సీఐటీయూ అధ్యక్షులు గడిగట్ల సత్తిబాబు, పాండవగిరి పెయింటింగ్ వర్కర్స్ యూనియన్ నాయకులు వడ్డి సత్యనారాయణ, మరిడమ్మ తల్లి పెయింటింగ్ యూనియన్ నాయకులు పాశిల రమణ, మున్సిపల్ వర్కర్స్ యూనియన్ నాయకులు శివకోటి అప్పారావు ప్రసంగించారు. ఈ కార్యక్రమంలో ప్రజానాట్య మండలి కళాకారులు రొంగల వీరాజు, డి.సత్యనారాయణ, కేదారి నాగు, మహాపతిన రాంబాబు, సిరిపురపు బంగారు రాజు అభ్యుదయ గీతాలు ఆలపించారు. ఈ కార్యక్రమంలో తాడిశెట్టి గంగ, దుర్గాప్రసాద్, వై వేణుగోపాల్, బుసరి శ్రీను, దాడి బేబీ, జాగరపు కుమారి, చల్లా స్నేహలత, ఫాతిమా, రాజమండ్రపు రామారావు, లోవకుమారి, విజయ, బాలాజీ, కెనడి సీఐటీయూ మండలం కార్యదర్శి క్రాంతి కుమార్ పాల్గొన్నారు. సమ్మె శిబిరం ప్రారంబానికి ముందుగా అంబెడ్కర్ విగ్రహానికి పూలమాల వేసి నివాళి అర్పించారు. మున్సిపల్ సెంటర్ నుండి మెయిన్ రోడ్డు వేములవారి సెంటర్ వరకు ర్యాలీ నిర్వహించి, మానవహారం నిర్వహించారు.

# టాలెంట్ టెస్ట్‌లో శ్రీ ప్రకాష్ విద్యార్థి ప్రతిభ

**పెద్దాపురం, (రాజధాని వార్తలు):** పెద్దాపురం రామారావు పేటలో గల శ్రీ ప్రకాష్ సినర్జీ పాఠశాలలో 5వ తరగతి చదువుచున్న టి సత్య సాయి జతిన్ దొర ప్రతిభను కనపరచి సివి రామన్ రాష్ట్ర స్థాయి టాలెంట్ టెస్ట్‌లో నాల్గవ స్థానాన్ని సాధించింది. "సుచిరిండియా ఫౌండేషన్" నిర్వహిస్తున్న సి.వి.రామన్ టాలెంట్ టెస్ట్‌లో కాకి నాడ జిల్లాకు సంబంధించి ప్రధమ స్థానాన్ని, రాష్ట్ర స్థాయిలో నాల్గవ స్థానాన్ని కైవసం చేసుకున్నందుకు గాను హైదరాబాద్ రవీంద్ర భారతిలో ఎమ్మెల్యేలు గంటా శ్రీనివాసరావు, చింతమనేని ప్రభాకర్, నటులు శ్రీకాంత్, శివాజీ రాజాల చేతుల మీదుగా అవార్డు, నగదు బహుమతి అందుకున్నట్టు డైరెక్టర్ తెలిపారు. ఈ ఘనత సాధించిన విద్యార్థిని శ్రీ ప్రకాష్ సినర్జీ పాఠశాల డైరెక్టర్ సిహెచ్. విజయ్ ప్రకాష్ పాఠశాల సీనియర్ ప్రిన్సిపాల్ యమ్.వి.వి.యస్ మూర్తి, పాఠశాల కోఆర్డినేటర్లు ప్రశాంతి, ఉషా చైతన్య, ఉపాధ్యాయులు అభినందించారు.

# 'ది ప్యారడైజ్' రిలీజ్ వెనక్కి.. ఏం జరిగింది?



నేచురల్ స్టార్ నాని కథనాయకుడిగా నటిస్తున్న హై ఓల్టేజ్ యాక్షన్ ఎంటర్ టైనర్ 'ది ప్యారడైజ్'. శ్రీకాంత్ ఓదెల దర్శకుడు. రా అండ్ రస్టిక్ యాక్షన్ డ్రామా. 'దసరా'లో నానిని పవ్వలు తాగే ధరణిగా ఊరమాస్ క్యారెక్టర్‌లో చూపించి అందరిని ఆశ్చర్యపరిచిన శ్రీకాంత్ ఓదెల 'ది ప్యారడైజ్'లో మరో కొత్త అవతారంలో ప్రజెంట్ చేస్తున్నాడు. రెండు జడలు వేసుకుని నాని ఇందులో కనిపించనున్నాడు. తన క్యారెక్టర్ పేరే 'జడల్'. రూత్‌లెస్ మాసీవ్ క్యారెక్టర్‌లో నాని రెగ్యులర్ ర్యారెక్టర్లకు పూర్తి భిన్నంగా ఇందులో కనిపించనున్నాడు. 'దసరా' వంటి పాన్ ఇండియా సంచలనం తరువాత మరోసారి వీరిద్దరి కాంబినేషన్‌లో వస్తున్న సినిమా ఇది. దీన్ని సుధాకర్ చెరుకూరి అత్యంత భారీ బడ్జెట్‌తో నిర్మిస్తున్నారు. 'రా స్టేట్మెంట్' పేరుతో రిలీజ్ చేసిన వీడియో సినిమాపై అంచనాల్ని పెంచేయడమే కాకుండా ఇండస్ట్రీ వర్గాలతో పాటు సినీ లవర్స్‌ని షాక్‌కు గురి చేసింది. కారణం అందులో వాడిన భాష. చరిత్రలో అందరూ చిలకలు, పావురాల గురించి రాసిర్రు గానీ అదే జాతిలో పుట్టిన కాకుల గురించి రాయలే. ఇది కడుపు మండిన కాకుల కథ. జమానా జమానా కెల్లి నడిచే శవాల కథ. ..ఒక లం..కొడుకు కథ- అంటూ రా డైలాగ్స్‌తో విడుదలైన వీడియో సినిమాపై అంచనాల్ని పెంచేసింది. అంతే కాకుండా బ్రూటల్ విలన్ శికంజ మాలిక్ పాత్రలో కలెక్షన్ కింగ్ మోహన్ బాబు షర్ట్ లెస్‌గా, పవర్ ఫుల్ క్యారెక్టర్‌లో నటిస్తుండటం, నవ్వులు పూయించే సంపూర్ణేష్ బాబు బిర్యానీగా సీరియస్ పాత్రలో కనిపిస్తుండటంతో ఈ ప్రాజెక్ట్ టాలీవుడ్‌లో హాట్ టాపిక్‌గా మారింది. మిగతా కీలక పాత్రల్లో 'కిల్' ఫేమ్ రాఘవ్ జుయల్, సొనాలీ కులకర్ణి, తనికెళ్ల భరణి, ఈశ్వరీరావు, రాజా రవీంద్ర, రామ్ జగన్ నటిస్తున్నారు. నాని కెరీర్‌లోనే అత్యంత రా అండ్ రస్టిక్ యాక్షన్ డ్రామాగా రూపొందుతున్న ఈ మూవీని ముందు మార్చి 26న రిలీజ్ చేయాలని ప్లాన్ చేశారు. అయితే అది అయ్యే పని కాదని, ఆ డేట్‌కు రావడం కష్టమేనని అప్పట్లో నిర్మాత సుధాకర్ చెరుకూరి హింట్ ఇచ్చాడు. భారీ స్థాయిలో తీస్తున్న సినిమా కావడం, హెవీ సీన్స్ ఉండటం..ఎక్కువ వర్క్‌కు స్కోప్ ఉండటం వల్ల మార్చిలో వచ్చే అవకాశం లేదని, సమ్మర్‌లో వస్తుందని ఇండైరెక్ట్‌గా చెప్పేశాడు. అయితే ఇదే సమయంలో మార్చిలో రిలీజ్ రావాల్సిన 'పెద్ది' వాయిదా పడి ఏప్రిల్ 30కి వెళ్లడం, పెద్ది స్థానంలో పవర్ స్టార్ పవన్ కల్యాణ్ ఉస్తాద్ భగత్‌సింగ్ రిలీజ్ అవుతుండటంతో నాని 'ది ప్యారడైజ్'ని సమ్మర్‌కు కాకుండా ఆగస్టుకు తీసుకెళ్లారు. 'ది ప్యారడైజ్' 90వ దశకం నేపథ్యంలో సాగే కథ. దీనికోసం భారీ సెట్‌లు, సికింద్రాబాద్‌లోని ఓ ఏరియానే టీమ్ రీ క్రియేట్ చేసింది. దీనికి తోడు భారీ స్థాయిలో గ్రాఫిక్స్ వర్క్‌కు స్కోప్ ఉంది. అవన్నీ పూర్తి చేసుకోవాలంటే చాలా టైమ్ కావాలి. ఆ కారణంగానే ఈ మూవీ రిలీజ్‌ని ఆగస్టు 21కి మార్చేశారట. ఐదు నెలలు టైమ్ ఉండటంతో కావాల్సిన వర్క్‌ని పర్‌ఫెక్ట్‌గా పూర్తి చేసి భారీ స్థాయిలో ఓ విజువల్ వండర్‌గా ప్రేక్షకుల ముందుకు తీసుకురావచ్చని ఈ టైమ్‌ని టీమ్ తీసుకున్నట్టుగా తెలిసింది.

# రవితేజ ప్లాన్ మార్చేశారా?



టాలీవుడ్ సీనియర్ హీరో, మాస్ మహారాజా రవితేజ కెరీర్‌లో ఇప్పుడు వరుస ఫ్లాపుల తర్వాత కీలక నిర్ణయాలు తీసుకుంటున్నట్లు సోషల్ మీడియాలో టాక్ వినిపిస్తోంది. గత కొంతకాలంగా ఆయన నటిస్తున్న సినిమాలు అనుకున్న స్థాయిలో ఆడకపోవడంతో.. ఇకపై భారీ బడ్జెట్ల జోలికి వెళ్లకుండా జాగ్రత్తగా మూవీలు చేయాలని ఫిక్స్ అయ్యారని వార్తలు వస్తున్నాయి. ప్రస్తుతం రవితేజ రెమ్యూనరేషన్ రేంజ్ సుమారు రూ.20- 25 కోట్ల మధ్య ఉందని వినికిడి. దీంతో సినిమా మొత్తం బడ్జెట్ రూ.40-50 కోట్లకు చేరుతుందట. ప్రమోషనల్ కార్యక్రమాలు సహా ఇతర ఖర్చులు కలిస్తే బడ్జెట్ మరింత పెరుగుతోందని టాక్. అలా ఒకవేళ సినిమా బడ్జెట్ రూ.100 కోట్ల దాకా వెళ్తే ప్రాజెక్ట్.. ఫైనాన్షియల్ డేంజర్‌లో పడే అవకాశం ఉందని నిర్మాతలు అంచనా వేస్తున్నారట. అందుకే కొత్త సినిమాల విషయంలో వారు కూడా ఆచితూచి అడుగులు వేస్తున్నారని సమాచారం.

మెగాస్టార్ చిరంజీవి విశ్వంభర తర్వాత దర్శకుడు వశిష్ట రవితేజతో మరో ప్రాజెక్ట్ ప్లాన్ చేసినప్పటికీ, బడ్జెట్ లిమిట్స్ కారణంగా అది ముందుకు సాగడం లేదని సమాచారం. కథపై అందరికీ ఇంట్రెస్ట్ ఉన్న ప్పటికీ, భారీ బడ్జెట్‌కు నిర్మాతలు సిద్ధంగా లేకపోవడం అందుకు కారణంగా తెలుస్తోంది. అదే సమయంలో ఓటీటీ ప్లాట్ ఫామ్‌ల ప్రభావం కూడా సినీ ఇండస్ట్రీపై పడుతుందనే చెప్పాలి. గతంలో డిజిటల్ రైట్స్ ద్వారా పెద్ద మొత్తంలో రికవరీ ఈజీ అయ్యేది. కానీ ఇప్పుడు పెద్ద మొత్తంలో డీల్స్ ఖరారు అవ్వకపోవడంతో థియేటర్ కలెక్షన్లపైనే మొత్తం ఆధార పడాల్సిన పరిస్థితి ఏర్పడింది. సినిమా ఫ్లాప్ అయితే నష్టాలు ఎక్కువ అవుతాయనే భయంతో నిర్మాతలు పెద్ద బడ్జెట్ విష యంలో వెనకడుగు వేస్తున్నారు. రవితేజ తన పేమెంట్ విధానాన్ని మార్చినట్లు టాక్ వినిపిస్తోంది. ఫిక్స్డ్ రెమ్యూనరేషన్ తగ్గించి, సినిమా లాభాల్లో వాటా తీసుకునే షేర్ మోడల్‌కు మారుతున్నారట. ఇలా చేస్తే నిర్మాతలపై భారం తగ్గి, సినిమా విజయం సాధిస్తే ఇద్దరికీ ప్రాఫిట్స్ అనే ఆలోచనతో ఆ నిర్ణ యం తీసుకున్నట్లు తెలుస్తోంది.

అయితే ఆయన డిసెషన్‌కు ఇప్పుడు అనేక మంది నెటిజన్లు సపోర్ట్ చేస్తున్నారు. కేవలం రవితేజ మాత్రమే కాదు, మరికొందరు హీరోల పరిస్థితి కూడా దాదాపు అలాగే ఉందని ప్రచారం జరుగుతోంది. ఏదేమైనా ఇప్పుడు ఫ్యాన్స్ మాత్రం రవితేజకు మద్దతుగా నిలుస్తున్నారు. సాలిడ్ స్టోరీ, సరైన కంటెంట్, కంట్రోల్డ్ బడ్జెట్ ఉంటే మాస్ మహారాజా మళ్లీ బ్లాక్ బస్టర్ ఇస్తారంటూ సోషల్ మీడియాలో కామెంట్లు చేస్తున్నారు. మరి ప్లాన్ మార్చుకుని ముందుకెళుతున్న రవితేజకు ఇకపై ఎలాంటి హిట్స్ దక్కుతాయో వేచి చూడాలి.

# చరణ్‌లో ఆ యాంగిల్ కూడానా?



ఉప్పెన ఫేమ్ బుచ్చిబాబు సానా దర్శకత్వంలో రూపొందుతున్న భారీ బడ్జెట్ సినిమా పెద్దిపై ఇప్పటికే భారీ అంచనాలు నెలకొన్నాయి. మెగా పవర్ స్టార్ రామ్ చరణ్ హీరోగా నటిస్తున్న ఈ చిత్రం శరవేగంగా షూటింగ్ జరుపుకుంటోంది. ఈ సినిమాలో బాలీవుడ్ స్టార్ జాన్వీ కపూర్ హీరోయిన్‌గా నటిస్తుండగా, ప్రముఖ నటులు జగపతి బాబు, కన్నడ స్టార్ శివ రాజ్‌కుమార్, బాలీవుడ్ నటుడు దివ్యేందు శర్మ కీలక పాత్రలు పోషిస్తున్నారు. ఏప్రిల్ 30న ప్రపంచవ్యాప్తంగా విడుదలకు సిద్ధమవుతున్న పెద్ది సినిమాపై ఇప్పటికే మంచి బజ్ నెలకొంది. పెద్ది హుక్ స్టెప్ పెద్ది సినిమా నుంచి ఇప్పటికే విడుదలైన ఫస్ట్ షాట్ గ్లింప్స్ ప్రేక్షకులను ఆకట్టుకోగా, ఫస్ట్ సింగిల్‌గా వచ్చిన చికిరి సాంగ్ కు మరింత రెస్పాన్స్ వచ్చింది. విడుదలైన కొద్ది రోజుల్లోనే ఈ పాట మిలియన్లలో వ్యూస్ సాధించడం విశేషం. ముఖ్యంగా ఈ పాటలో రామ్‌చరణ్ వేసిన హుక్ స్టెప్ సోషల్ మీడియాలో వైరల్ అయింది. ఇన్‌స్టా, యూట్యూబ్‌లో ఈ హుక్ స్టెప్‌పై ఎన్నో రీల్స్ కూడా వచ్చాయంటే ఆ సాంగ్ ఎంత ఫేమస్ అయిందో అర్థం చేసుకోవచ్చు. ఈ సాంగ్‌లో చరణ్ కూర్చుని చేసే స్పెషల్ స్టెప్‌తో పాటూ, బ్యాట్ పట్టుకుని చేసే స్టెప్ విపరీతంగా వైరల్ అయిన విషయం తెలిసిందే. రీసెంట్‌గా ఓ డ్యాన్స్ షోలో చికిరి సాంగ్‌ను కొరియోగ్రఫీ చేసిన జానీ మాస్టర్ ఈ సాంగ్ గురించి మాట్లాడారు. చికిరి సాంగ్ హుక్ స్టెప్ కంపోజ్ చేసి చూపించినప్పుడు చరణ్ ఎలా రియాక్ట్ అయ్యారని అడగ్గా, దానికి జానీ మాస్టర్ చెప్పిన ఆన్సర్ అందరినీ ఆశ్చర్యపరిచింది. చికిరి సాంగ్‌లో నిల్చుని వేసే స్టెప్‌తో పాటూ, బ్యాట్ పట్టుకుని చేసే స్టెప్ చరణ్ స్వయంగా ఆలోచించి రూపొందించారని, పాటలో కూర్చుని వేసే హుక్ స్టెప్‌ను మాత్రమే తాను డిజైన్ చేశానని చెప్పడంతో అక్కడున్న వారంతా షాకయ్యారు. ఆ డ్యాన్స్ షోలో జానీ మాస్టర్‌తో పాటూ నిహారిక కూడా ఓ జడ్జిగా వ్యవహరిస్తుండగా, ఆమె కూడా ఈ విషయం విని వావ్ అంటూ ఆశ్చర్యపోయారు. సాంగ్‌ను కొరియోగ్రఫీ చేసిన జానీ మా**ఇంటర్నెట్ డెస్క్:** ప్రధాన మంత్రి నూతన కార్యాలయ భవనం సేవా తీర్థ్‌ను నేడు ప్రధాని మోదీ ప్రారంభించారు. ఇక నూతన కార్యాలయంలో తొలి రోజున ప్రధాని ఓ కొత్త సంక్షేమ పథకాన్ని ప్రారంభించారు. రోడ్డు ప్రమాద బాధితులకు తక్షణ వైద్య సాయం అం దించేందుకు పీఎమ్-రాహత్ పేరిట ఈ పథకాన్ని ప్రకటించారు. రోడ్డు ప్రమాదాలు జరిగినప్పుడు బాధితులకు తొలి గంటలో వైద్య సాయం అందడం అత్యవసరం. ఈ

# బుట్టబొమ్మ ఫోకస్ మొత్తం దానిపైనే!



ఒకప్పుడు టాలీవుడ్‌లో స్టార్ హీరోయిన్ల లిస్ట్‌లో మొదట్లో నిలిచిన పూజా హెగ్డే ఇప్పుడు కొత్త ప్లాన్ తో తిరిగి రీఎంట్రీకి సిద్ధమవుతున్నారు. వరుస సక్సెస్‌లతో స్టార్ హీరోల సరసన మెరిసిన ఈ బ్యూటీ, ఆ తర్వాత ఎదురైన వరుస పరాజయాలతో కొంత వెనుకబడ్డారు. అయితే తన కెరీర్‌లో వచ్చిన ఈ మలుపును ఒక బ్రేక్‌లాగా కాకుండా పూజా దాన్నొక రీసెట్ బటన్‌గా తీసుకున్నట్టుగా కనిపిస్తోంది. టాలీవుడ్‌లో ఒక దశలో అత్యంత బిజీ హీరోయిన్‌గా కొనసాగిన పూజా హెగ్డే, భారీ పారితోషికం కారణంగా కూడా కొన్ని ప్రాజెక్టులు చేజార్చుకుందనే టాక్ ఇండస్ట్రీలో వినిపించింది. నిర్మాతలు ఖర్చులను కట్టడి చేయాలనుకున్న సమయంలో ఆమె రెమ్యునరేషన్ అడ్డంకిగా మారిందని అప్పట్లో ప్రచారం జరిగింది. అదే సమయంలో పూజా హీరోయిన్‌గా నటించిన కొన్ని సినిమాలు బాక్సాఫీస్ వద్ద నిరాశపరిచాయి. ఈ పరిణామాలతో పూజాకు టాలీవుడ్‌లో గ్యాప్ ఏర్పడింది. అయితే ప్రస్తుతం పరిస్థితులు మారుతున్నాయి. తమిళం, హిందీ భాషల్లో సినిమాలు చేస్తూనే మంచి బ్రాండ్ ఎండార్స్‌మెంట్‌లతో బిజీగా ఉన్నప్పటికీ, పూజా హెగ్డే దృష్టి మళ్లీ తెలుగుపైనే ఉందని సమాచారం. టాలీవుడ్‌లో తాను సంపాదించిన స్టార్‌డమ్, అభిమానుల ఆదరణ ఆమెకు ప్రత్యేకమని భావిస్తున్న పూజా, మళ్లీ ఇక్కడ స్ట్రాంగ్ కంబ్యాక్ ఇవ్వాలనే ఉద్దేశంతో కథల ఎంపికలో జాగ్రత్తగా వ్యవహరిస్తున్నట్టు తెలుస్తోంది. రీసెంట్‌గా పూజాని రెండు తెలుగు సినిమాల కోసం సంప్రదించినట్టు సమాచారం.

అయితే ఈసారి రెమ్యూనరేషన్ విషయంలో కూడా సర్దుబాటు చేసేందుకు అమ్మడు సిద్ధంగా ఉందన్న వార్త ఇండస్ట్రీ వర్గాల్లో డిస్కషన్ పాయింట్ అయింది. ఇది ఆమె కంబ్యాక్‌పై ఉన్న సీరియస్‌నెస్‌ను స్పష్టంగా చూపిస్తోంది. కథ, పాత్ర ప్రాధాన్యం, బ్యానర్ విశ్వసనీయత లాంటి అంశా లను పూజా ప్రాధాన్యంగా తీసుకుంటున్నారని అంటున్నారు. ఇన్‌సైడ్ టాక్ ప్రకారం ఫిబ్రవరిలోనే పూజా నెక్ట్స్ తెలుగు ప్రాజెక్ట్‌ను అధికారికంగా ప్రకటించే అవకాశం ఉందని.. సరైన కథ, సరైన హీరోతో మళ్లీ టాలీవుడ్‌లో తన ముద్ర వేసేందుకు పూజా హెగ్డే వ్యూహాత్మకంగా అడుగులు వేస్తున్నారని సినీ విశ్లేషకులు అభిప్రాయపడుతున్నారు. కెరీ ర్‌లో వచ్చిన ఒడిదుడుకులు స్టార్‌డమ్‌ను తగ్గించవని, ఆ ఒడిదుడకులను ఎదుర్కొని మరోసారి టాలీవుడ్‌లో పూజా స్టార్‌గా ఎదుగుతారా లేదా అనేది త్వరలోనే తేలనుంది.

# నోంద్రుకోనను ఒక పర్యాటక గ్రామంగా తీర్చిదిద్దుతాం

## - గ్రామ ముస్తాబును పండుగలా మార్చడం అభినందనీయం : జిల్లా కలెక్టర్ డా.ఎన్.ప్రభాకరరెడ్డి





**పార్వతీపురం, (రాజధాని వార్తలు):** గుమ్మలక్ష్మీపురం మండలం లోని నోంద్రుకోనను ఒక పర్యాటక గ్రామంగా మార్చాలని తాను కోరుకుంటున్నట్లు జిల్లా కలెక్టర్ డా. ఎన్.ప్రభాకరరెడ్డి తెలిపారు. ఇందుకు అవసరమైన పూర్తి సహాయ సహకారాలను జిల్లా యంత్రాంగం తరపున అందిస్తామని హామీ ఇచ్చారు. త్వరలోనే పర్యాటక ప్యాకేజిని అమలు చేయబోతున్నామని, తోటపల్లి దేవాలయంతో పాటు తాడికొండ, కుశ సమీప జలపాతాలకు వెళ్లే పర్యాటకులు ఈ గ్రామాన్ని కూడా సందర్శించేలా పర్యాటక ప్యాకేజీలో చేర్చుతామని అన్నారు. అలాగే గ్రామస్తుల కష్టం వృధా కాకుండా తగిన సహాయ సహకారాలు అందించాలని ఐటిడిఏ ప్రాజెక్ట్ అధికారి, సబ్ కలెక్టరుని కలెక్టర్ కోరారు. గురువారం నోంద్రుకోనలో జరిగిన గ్రామ ముస్తాబు కార్యక్రమానికి జిల్లా కలెక్టర్ ముఖ్య అతిధిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గ్రామంలోని ప్రతి ఒక్కరూ శుభ్రంగా ముస్తాబు కావడమే కాకుండా ఒక పండుగలా గ్రామ ముస్తాబును మార్చడం అభినందనీయమని అన్నారు. ఎటువంటి సౌకర్యాలు లేని గిరిజన గ్రామంలో మాతో పాటు అన్ని కుటుంబాలు, గ్రామం ముస్తాబు కావాలని ఆదర్శవంతమైన గ్రామంగా తీర్చిదిద్దేందుకు కృషిచేసిన అందరికి అభినందనలు తెలిపారు. గ్రామంలో అడుగు పెట్టిన దగ్గర నుంచి గ్రామం వరకు అందమైన పూలమొక్కలు, దేవతా విగ్రహాలు, కుండలు వంటివి ఏర్పాటుచేయడం గర్వకారణం అన్నారు. పిల్లలతో ప్రారంభించిన ముస్తాబు పట్ల రాష్ట్ర ముఖ్యమంత్రి ఆకర్షితులై, ప్రతి కుటుంబం, గ్రామం పరిశుభ్రంగా ఉండాలని, దేశ విదేశీ పర్యాటకులు సైతం వచ్చేలా చేయాలని లక్ష్యాన్ని నిర్దేశించినట్లు గుర్తు చేశారు. గ్రామంలోని పరిశుభ్రతను, గ్రామస్తుల సృజనాత్మకతను ప్రత్యేకంగా అభినందించారు. గ్రామంలోని ప్రజలందరూ వ్యక్తిగత పరిశుభ్రతతో పాటు ఆరోగ్యంగా, చెత్త లేకుండా గ్రామాలు పరిశుభ్రంగా ఉండాలనే ఆలోచనతో గ్రామ ముస్తాబు కార్యక్రమానికి శ్రీకారం చుట్టామని అన్నారు. అయితే గ్రామస్తుల ఆలోచనలు తన అంచనాలను మించి ఉన్నాయని, వారి సృజనాత్మకతకు ఈ గ్రామం అద్దం పడుతుందని కితాబిచ్చారు. ఈ ఆదర్శ గ్రామానికి తాను అండగా ఉంటానని, ఈ గ్రామాన్ని త్వరలోనే పూర్తిస్థాయి పర్యాటక గ్రామంగా మారుస్తామని భరోసా ఇచ్చారు. పిల్లల ఆహ్లాదాన్ని దృష్టిలో ఉంచుకొని ఊరు మధ్యలో పార్కును ఏర్పాటు చేయడం పట్ల హర్షం వ్యక్తం చేశారు. ఈ గ్రామాన్ని అందంగా తీర్చిదిద్దడంలో యువత చూపిన చొరవ, పోటీతత్వం అద్భుతమని కొనియాడారు. గ్రామ ప్రత్యేక అధికారి ఉషారాణి, మండల ప్రత్యేక అధికారి కనకదుర్గ వంటి మహిళా ఉద్యోగుల పట్టుదల గ్రామానికి కొత్త రూపాన్ని ఇచ్చాయని తెలిపారు. మహిళా ఉద్యోగులు ఒక అడుగు ముందుకేసి పనులను నడిపించడం గర్వకారణమని అన్నారు. అలాగే సర్పంచ్ చలపతి వినూత్నమైన ఆలోచనలతో గ్రామాన్నితీర్చిదిద్ది, ఋణాలు రాష్టవ్యాప్తంగా ప్రారంభించడం గర్వకారణమన్నారు. గ్రామంలో పెండింగ్‌లో ఉన్న పనులను త్వరలోనే పూర్తి చేస్తామని, స్థానిక ఎమ్మెల్యే ద్వారా వీటిని ప్రారంభించేలా చర్యలు తీసుకుంటామని కలెక్టర్ ఈ సందర్భంగా హామీ ఇచ్చారు. ఈ ప్రాంతంలో పర్యాటక స్థలాలను మరిన్ని గుర్తించి, పర్యాటకులు విచ్చేసేలా ప్రణాళికలు రచించాలని, ఇక్కడి మహిళలు చేసిన నృత్యాలు చాలా బాగున్నాయని, కళాకారులు బృందంగా ఏర్పడి మరింత ఆకట్టుకునేలా చేయాలని గ్రామస్తులను కోరారు. కళాకారులను ప్రోత్సాహించేందుకు మన్యం కళా వేదిక ఉందని, మీ ప్రతిభతో రాష్ట్ర, దేశవ్యాప్తంగా ప్రదర్శనలు ఇవ్వాలని, ఆదాయం సంపాదించాలని ఆకాంక్షించారు. బాగా చేస్తే ఢిల్లీ వరకు పంపుతామని హామీ ఇచ్చారు. నృత్యం చూసేందుకే దేశ, విదేశాల నుంచి పర్యాటకులు వచ్చేలా కృషిచేయాలని కళాకారులకు పిలుపునిచ్చారు. ఇక్కడ మంచి వేదిక ఉందని, ఈ వేదికపై అమ్మాయిల నృత్య కార్యక్రమాలను ఏర్పాటుచేసేలా చర్యలు చేపట్టాలని పీఓను కలెక్టర్ కోరారు. అలాగే వేదికకు మంచి పేరు పెట్టి బోర్డును ఏర్పాటు చేయాలని గ్రామస్తులకు సూచించారు. పంచాయతీ కార్యదర్శి వెంకట్ నాయుడు గ్రామస్తుల సహకారంతో చేసిన కృషి ఫలితంగా బియ్యాలవలస గ్రామాన్ని జిల్లాలోనే మొట్టమొదటి 'ముస్తాబు గ్రామంగా' తీర్చిదిద్దిన తీరును కలెక్టర్ కొనియాడారు. కుశ వంటి గిరిజన గ్రామంలో రోడ్ల మీద పడుకునేంతగా పరిశుభ్రంగా ఉంచిన ఆదర్శ గ్రామం తీరును ఆయన ప్రశంశించారు. కుశ వంటి గిరిజన గ్రామానికి మంచి చేయాలనే తపన, పట్టుదలతో డిప్యూటీ ఎంపీడీఓ శ్రీనివాస్ కృషి చేసారని గుర్తు చేశారు. జాయింట్ కలెక్టర్, ఇంచార్జి పీఓ సి.యశ్వంత్ కుమార్ రెడ్డి మాట్లాడుతూ ఈ గ్రామాన్ని ఇంత అద్భుతంగా తీర్చిదిద్దిన గ్రామస్తులకు అభినందనలు తెలిపారు. ఇంజనీరింగ్ శాఖ ద్వారా ఇటువంటి పనులు చేపట్టేందుకు మూడు నాలుగు నెలల సమయంతో పాటు రూ.5 లక్షలకు అంచనాలు సిద్ధం చేస్తారని, అటువంటిది గ్రామస్తులందరూ కలిసి ఈ గ్రామాన్ని ఆదర్శంగా తీర్చిదిద్దారని కొనియాడారు. ఈ గ్రామంలో చేపట్టిన ప్రతి పని భారం ప్రతి ఒక్కరికి స్ఫూర్తిని ఇస్తుందని కొనియాడారు. ఈ కార్యక్రమంలో సబ్ కలెక్టర్ పవార్ స్వప్నిల్ జగన్నాథ్, ఐసీడీఎస్ పీడీ డా.టి.కనకదుర్గ, డిప్యూటీ ఎంపీడీవో శ్రీనివాస్, గ్రామ ప్రత్యేక అధికారి ఉషారాణి, సర్పంచ్, ఇతర మండల స్థాయి అధికారులు, గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

# విద్యుత్ ఉద్యోగుల రక్తదానం

## - బ్లడ్ బ్యాంక్‌కి సోలార్ యూనిట్ ఏర్పాటుకు హామీ






**విజయనగరం, (రాజధాని వార్తలు):** ఆంధ్రప్రదేశ్ ఎలక్ట్రికల్ ఎంప్లాయిస్ యూనియన్ 77వ వ్యవస్థాపక దినోత్సవం సందర్భంగా సూపరింటెండింగ్ ఇంజనీర్ ఎం.లక్ష్మణరావు ఆధ్వర్యంలో ఇండియన్ రెడ్‌క్రాస్ సొసైటీ సహకారంతో రక్తదాన శిబిరం ఏర్పాటు చేసి 89 యూనిట్స్ సేకరించడమయినది. ఎస్.ఈ. స్వయంగా రక్తదానం చేయడమేకాక, రెడ్ క్రాస్ సొసైటీ లైఫ్ మెంబెర్‌గా చేరడంతో పాటు 25 మందిని లైఫ్ మెంబర్స్‌గా చేర్పించినారు. అంతేకాకుండా బ్లడ్ సెంటర్‌కి అవసరమయిన 10 కిలోవాట్స్ సామర్థ్యంగల సోలార్ ఎక్విప్మెంట్ ఏర్పాటు చేయుటకు హామీ ఇచ్చిన్నారు. ఈ సందర్భంగా ఎస్ఈని రెడ్ క్రాస్ చైర్మన్ ప్రసాదరావు అభినందించారు.



# గిరిజన ప్రజలకు మెరుగైన వైద్య సేవలు అందాలి

## - లక్కగూడలో ఐడబ్ల్యూఎంపి పనుల పరిశీలన






**జి.ఎల్.పురం, (రాజధాని వార్తలు):** గిరిజన ప్రజలకు మెరుగైన వైద్య సేవలు అందించాలని జాయింట్ కలెక్టర్ మరియు ఇంచార్జి ఐటిడిఎ ప్రాజెక్ట్ అధికారి సి.యశ్వంత్ కుమార్ రెడ్డి వైద్యాధికారులను ఆదేశించారు. జి.ఎల్.పురం మండల పరిధిలో పీఓ గురువారం విస్తృతంగా పర్యటించారు. ఈ పర్యటనలో భాగంగా భద్రగిరిలోని ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలోని వార్డులను, మందుల నిల్వను పరిశీలించి రోగులతో మాట్లాడారు. వైద్యులు, సిబ్బంది సమయపాలన పాటించాలని హెచ్చరించారు. గిరిజన ప్రాంత ప్రజలకు మెరుగైన వైద్య సేవలు అందేలా చూడాలని, అత్యవసర మందులు అందుబాటులో ఉంచాలని ఆదేశించారు. లక్కగూడ గ్రామంలో జరుగుతున్న అభివృద్ధి పనులను మరియు భద్రగిరిలోని ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని ఆయన తనిఖీ చేశారు. ముందుగా లక్కగూడ గ్రామంలో (ఇంటిగ్రేటెడ్ వాటర్షెడ్ మేనేజ్మెంట్ ప్రోగ్రామ్) పథకంలో భాగంగా చేపట్టిన పనులను పీఓ క్షేత్రస్థాయిలో పరిశీలించారు. భూగర్భ జలాల పెంపు కోసం నిర్మిస్తున్న పర్కోలేషన్ ట్యాంక్ పనులను పరిశీలించి, నాణ్యత విషయంలో రాజీ పడకూడదని అధికారులను ఆదేశించారు. కొండ ప్రాంతాల నుండి వచ్చే నీటి ప్రవాహాన్ని క్రమబద్ధీకరించడానికి చేపట్టిన రాక్ ఫిల్లింగ్ పనులను చూసి, వర్షాకాలంలోపు ఈ పనులు పూర్తి చేయాలని సూచించారు. అనంతరం ఈ కార్యక్రమంలో సంబంధిత శాఖల అధికారులు, ఇంజనీరింగ్ సిబ్బంది మరియు ఆరోగ్య శాఖ సిబ్బంది పాల్గొన్నారు.

# "తల్లికి వందనం" ఇవ్వరూ ?

- ఓ నిస్సహాయురాలైన తల్లి ఆవేదన
- స్పందన, ప్రజాదర్బార్‌లో కూడా తన ఆవేదన వ్యక్తం చేసిన తల్లి
- తల్లి బ్యాంక్ ఖాతాకు మాత్రమే ఆధార్ అనుసంధానం చేయాలన్నదే ఈ పథకం నిబంధన






**దత్తిరాజేరు (గజపతినగరం), (రాజధాని వార్తలు):** "సూపర్ సిక్స్"లో భాగంగా ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం, ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ప్రతిష్టాత్మకంగా చేపట్టిన పథకమే "తల్లికి వందనం". ఈ పథకం కింద ఎంతమంది పిల్లలు ఉన్నా ప్రతి ఒక్కరికి 15 వేల రూపాయలు అందించాలన్నదే ప్రభుత్వం లక్ష్యం. తల్లి బ్యాంక్ ఖాతా ఆధార్‌తో అనుసంధానించబడి ఉండి తల్లి ఖాతాకు మాత్రమే 15 వేల రూపాయలు జమ కావా లన్నది ఈ పథకం నిబంధన. కానీ అన్ని అర్హతలు ఉన్నా తల్లికి వందనం పథకం ప్రకారం తన కొడుకుకి అందాల్సిన 15 వేల రూపాయలు తన ఖాతాకి అనుసంధానం చేయలేదన్న ఓ తల్లి ఆవేదన. వివరాల్లోకి వెళితే దత్తిరాజేరు మండలంలోని చినకాద గ్రామంలో గల గొల్లపేట ఎంపీపీ పాఠశాలలో మన్యాల హర్షవర్ధన్ అనే విద్యార్థి నాలుగో తరగతి చదువుతున్నాడు. తల్లికి వందనం పథకం కింద తన కుమారుడు హర్షవర్ధన్‌కి లబ్ది జరగలేదని విలేకరుల సమావేశంలో తల్లి మన్యాల జానకి ఆవేదన వ్యక్తం చేసింది. పాఠశాల ఉపాధ్యాయుడు యు డైస్ వివరాలు నమోదు చేసేటప్పుడు తన ఆధార్ నెంబర్కు బదులుగా తండ్రి చంద్రరావు ఆధార్ నెంబర్ను నమోదు చేశారని జానకి వాపోతూ విలేకరులకు తెలియజేశారు. ఉపాధ్యాయుడు చేసిన తప్పు కారణంగా తల్లికి వందనం డబ్బులు తన ఖాతాలో జమ కావడం లేదని జానకి అన్నారు. ఈ విషయాన్ని స్పందనకు ఫిర్యాదు చేశామని, అదే విధంగా ప్రజాదర్బార్లో కూడా విన్నవించుకున్నామని తల్లి జానకి చెప్పారు.మండల విద్యా శాఖ అధికారులు, జిల్లా విద్యాశాఖ అధికారుల ఆదేశాల ప్రకారం సమగ్రమైన విచారణ జరిపి తనకు న్యాయం జరిగేలా చేయాలని తల్లి మన్యాల జానకి విలేకరుల సమావేశం ద్వారా తన ఆవేదనను జిల్లా విద్యాశాఖ అధికారులకు ప్రజాప్రతినిధులకు విన్నవించుకున్నారు.

# తప్పుల్లేని పాసుపుస్తకాలనే పంపిణీ చేయాలి

## - డెంకాడ, బొండపల్లి మండలాల్లో పర్యటించిన జెసి సేధు మాధవన్



**బొండపల్లి, డెంకాడ, (విజయనగరం), (రాజధాని వార్తలు):** తప్పులు లేని పాసుపుస్తకాలనే పంపిణీ చేయాలని జాయింట్ కలెక్టర్ ఎస్.సేధు మాధవన్ అధికారులను ఆదేశించారు. ఆయన గురువారం బొండపల్లి, డెంకాడ మండలాల్లో పర్యటించారు. తాహసీల్దార్ కార్యాలయాల్లో జరుగుతున్న పట్టాదారు పాసు పుస్తకాల పరిశీలనా ప్రక్రియను తనిఖీ చేశారు. బొండపల్లి, డెంకాడ తాహసీల్దార్లు డి.రాజేశ్వర్రావు, ఎన్.రాజారావును అడిగి వివరాలు తెలుసుకున్నారు. రైతుల ఖాతాలను క్షుణ్ణంగా పరిశీలించి, రైతుల వద్దనుంచి సరైన వివరాలను సేకరించి, ఎటువంటి తప్పులు లేని పాసుపుస్తకాలను ముద్రించాలని ఆదేశించారు. వాటిని మార్చి 2వ తేదీ నుంచి 9వ తేదీలోగా పంపిణీ చేయాలని సూచించారు. డెంకాడ మండలం సింగవరం, బొండపల్లి మండలం కొండకిండాం సచివాలయాలను తనిఖీ చేశారు. సిబ్బందికి పలు సూచనలు చేశారు. ఈ సందర్భంగా జెసి మాట్లాడుతూ అన్ని వివరాలు సరిపోయిన తరువాత ఈకెవైసి అనంతరం పట్టాదారు పాసుపుస్తకాలను ముద్రించాలని చెప్పారు. జాయింట్ ఎల్పిఎంలను విడదీయాలని, తద్వారా కొత్తగా రూపొందిన ఖాతాలను సైతం తనిఖీ చేసి, వాటికి కూడా పాసు పుస్తకాలను తయారు చేయాలని ఆదేశించారు. మ్యుటేషన్లను 15 రోజుల్లోగా పూర్తి చేయాల్సి ఉంటుందని జెసి స్పష్టం చేశారు. షెడ్యూల్ ప్రకారం మార్చినెలలో చేయాల్సిన పాసుపుస్తకాల పంపిణీని పూర్తి చేయాలని ఆదేశించారు. ఈ కార్యక్రమంలో బొండపల్లి తహసీల్దార్ డోల రాజేశ్వరరావు, డిప్యూటీ తాసిల్దార్, కార్యాలయ సిబ్బంది, డెంకాడ తహసిల్దార్, కార్యాలయ సిబ్బంది పాల్గొన్నారు.

# విక్టోరియా ఆసుపత్రికి దక్కిన మరో అరుదైన గుర్తింపు



**విశాఖపట్నం, (రాజధాని వార్తలు):** పేద ప్రజలకు ప్రసూతి సేవలు అందిస్తున్న ప్రభుత్వ విక్టోరియా ఆసుపత్రికి ఐఎస్ఓ సర్టిఫికెట్ లభించింది. కలెక్టర్ ఎంఎఎన్ హరేంద్ర ప్రసాద్ సమక్షంలో హెచ్ వైఎం ఇంటర్నేషనల్ సర్టిఫికెట్స్ ను ప్రతినిధి శివయ్య హాస్పిటల్ సూపరింటెండెంట్ డాక్టర్ పి. ఉషా ప్రసాద్ కు ఈ సర్టిఫికెట్ను అందజేశారు. ఇటీవల ఐఎస్ఓ అధికా రుల బృందం ఆసుపత్రిలో విస్తృతంగా పర్యటించింది. ఆసుపత్రి లోని అన్ని విభాగాలను వారు అంతర్జాతీయ ప్రమాణాల ప్రకారం నిశితంగా పరిశీలించారు. రోగుల భద్రత, సేవలు నాణ్యత, ఆసుపత్రి నిర్వహణ విధానాలు, రికార్డుల నిర్వహణ మౌలిక వసతులు, సేవల అమలులో ప్రభుత్వ విక్టోరియా ఆసుపత్రి ఐ ఎస్ఓ ప్రమాణాలకు అనుగుణంగా ఉన్నట్లు బృందం నిర్ధారిం చింది. ఇందులో భాగంగా ఆసుపత్రికి ఐఎస్ఓ సర్టిఫికెట్ను మంజూరు చేసింది. భవిష్యత్తులోనూ రోగులకు నాణ్యమైన సురక్షితమైన వైద్య సేవలు అందించేందుకు కట్టుబడి ఉన్నామని ఆసుపత్రి వర్గాలు తెలిపాయి. తల్లి పిల్లల విభాగానికి సంబంధించి నూతన భవనాన్ని ఏర్పాటు చేయాలని, సూపరింటెండెంట్ ఉషా ప్రసాద్ కలెక్టర్ని కోరడం జరిగింది. ఈ విషయంపై ఆయన సానుకూలంగా స్పందించినట్లు తెలుస్తోంది.

# దొంగతనం కేసులో నిందితుడికి జైలు : మెజిస్ట్రేట్

**గజపతినగరం, (రాజధాని వార్తలు):** ఓ దొంగతనం కేసుకు సంబంధించి నిందితుడికి జైలుశిక్ష, జరిమానా విధిస్తూ స్థానిక ఫస్ట్ క్లాస్ మెజిస్ట్రేట్ ఏ.విజయ రాజ్‌కుమార్ గురువారం తీర్పు చెప్పారు. వివరాలు ఇలా ఉన్నాయి. మెంటాడ గ్రామంలోనీ నగర సన్యాసమ్మ ఇంట్లో 2023 లో జరిగిన దొంగతనం కేసులో పట్టుబడిన నిందితుడు నగర లక్ష్మణరావుకు మేజిస్ట్రేట్ ఏ.విజయరాజ్ కుమార్ 6 నెలల సాధారణ జైలు శిక్ష, 1000 రూపాయలు జరిమానా విధించారు.




# మక్కువలో వైఎస్ఆర్సిపి కార్యకర్తల మండల స్థాయి విస్తృత స్థాయి సమావేశం





**మక్కువ, (రాజధాని వార్తలు):** మక్కువలో స్థానిక వైఎస్ఆర్సిపి కార్యాలయం నందు మక్కువ మండల వైఎస్ఆర్సిపి కార్యకర్తల విస్తృతస్థాయి సమావేశం మక్కువ మండల వైఎస్ఆర్సిపి అధ్యక్షులు మావుడి రంగు నాయుడు అధ్యక్షతన జరిగింది. సమావేశానికి హాజరైన మాజీ డిప్యూటీ సీఎం రాజన్నదొర మాట్లాడుతూ కార్యకర్తలే పార్టీకి వెన్నుముక అని గ్రామస్థాయి నుండి కార్యకర్తలను కమిటీలుగా ఏర్పాటుచేసి మన పార్టీ అధినేత జగన్మోహన్ రెడ్డి ఆదేశానుసారం పార్టీ బలోపేతానికి కృషి చేయాలని, ప్రభుత్వ వైఫల్యాలను ఎప్పటికప్పుడు ప్రజల వద్దకు తీసుకువెళ్లి ప్రజలకు నిరంతరం చేరువగా ఉండాలని అలాగే ప్రభుత్వం నుంచి వచ్చే బెదిరింపు ధోరణి ధీటుగా ఎదుర్కోవాలని ప్రతి ఒక్క కార్యకర్త ఒక సైనికుడిగా పనిచేయాలని రాబోయే స్థానిక సంస్థల ఎన్నికలకు మనమంతా సిద్ధంగా ఉండాలని. రాబోయే 2029 ఎన్నికల్లో తిరిగి మన నాయకుడు జగన్ మోహన్ రెడ్డి సీఎంగా చేయడమే మన లక్ష్యంగా పనిచేయాలని, తద్వారా ఆంధ్రప్రదేశ్ ప్రజలకు మేలు చేకూరే విధంగా ముందుకు పోవాలని ఈ సందర్భంగా ఆయన కార్యకర్తలను ఉద్దేశించి పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో మక్కువ జడ్పిటిసి రాష్ట్ర వైఎస్ఆర్సిపి కార్యదర్శి అలాగే కురుపాం పార్వతిపురం నియోజకవర్గాల పరిశీలకులు మామిడి శ్రీనివాసరావు మాట్లాడుతూ రాబోయే స్థానిక సంస్థల ఎన్నికల దృశ్య ప్రతి ఒక్క కార్యకర్త పార్టీ గెలుపుకై అహర్నిశలు కష్టపడి పని చేయాలని. రానున్న రోజుల్లో పార్టీలో కార్యకర్తలకే పెద్దపీట అని అన్నారు. కార్యకర్తలను ఎంత కష్టపడితే అంత గుర్తింపు దక్కుతుందని ఈ సందర్భంగా తెలియజేశారు. అధికార పార్టీ బెదిరింపు ధోరణిని తిప్పి కొట్టాలని పిలుపునిచ్చారు. 2029 లో మళ్లీ రాబోయేది వైఎస్ఆర్సిపి ప్రభుత్వం అని జగన్మోహన్ రెడ్డి సీఎంగా ప్రమాణ స్వీకారం చేస్తారని ఈ సందర్భంగా ఆయన అన్నారు. ఇప్పటినుండే కార్యకర్తలంతా కార్యాన్ముకులు కావాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో 21 పంచాయతీల నుంచి వైఎస్ఆర్సిపి సర్పంచులు ఎంపీటీసీలు కార్యకర్తలు పాల్గొన్నారు.

# పర్యటక రంగ నిర్వహణకు బిడ్‌లు ఆహ్వానం



**అమలాపురం, (రాజధాని వార్తలు):** డా.బి.ఆర్.అంబేద్కర్ కోనసీమ జిల్లాలో జిల్లా పర్యాటక మండలి సూచించిన 2 పర్యాటక ప్రదేశాలలో ఓపెన్ ఆడిటోరియం, కేఫెటేరియ, రెస్టారెంట్, వెయిటింగ్ హాల్ మరియు సాహస క్రీడలు నిర్వహణ కొరకు ఆసక్తి గల మరియు సంబంధిత ఆతిథ్య రంగంలో కనీసం 3 అనుభవం కలిగిన వ్యక్తులు, సంస్థల నుండి బిడ్లు ఆహ్వానిస్తున్నట్లు జిల్లా కలెక్టర్ ఆర్ మహేష్ కుమార్ తెలిపారు. వీటిలో మొదటిది మామిడికుదురు మండలం పాశర్లపూడి గ్రామంలో ఓపెన్ ఆడిటోరియం, కేఫెటేరీయ & రెస్టారెంట్, వెయిటింగ్ హాల్, సాహస క్రీడలు నిర్వహణ నిమిత్తం 2833 చ.మీ.(0.70 సెంట్లు) కనీస బాడుగ (అద్దె) రూ.5,00, 000లు చెల్లించనున్నట్లు తెలిపారు. రెండవది మామిడికుదురు మండలం అదుర్రులో ఓపెన్ ఆడిటోరియం, కేఫెటేరీయ రెస్టారెంట్, వెయిటింగ్ హాల్, సాహస క్రీడలు నిర్వహణ కొరకు 4047 చ.మీ.(ఒక ఎకరం) కనీస బాడుగ (అద్దె) రూ.3,00, 000లు నిర్ణయించినట్లు తెలిపారు. ఆసక్తి గల అభ్యర్థులు రూ. 5000 డిపాజిట్‌ను అధ్యక్షులు జిల్లా పర్యాటక కౌన్సిల్, మరియు డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ కోనసీమ జిల్లా కలెక్టర్ పేరున డిడి రూపంలో ఇచ్చి టెండర్ ఫారంను జిల్లా పర్యా టక అధికారి, కోఆర్డినేట్ సెక్షన్, కలెక్టరేట్ కార్యాలయం, డా.బి.ఆర్.అంబేద్కర్ కోనసీమ జిల్లా, అమలాపురం నందు 16.02.2026 తేది నుండి 02.03.2026 వరకు ఉదయం 11.00 గం. నుండి సాయంత్రం 3.00 గం. మధ్య కార్యాలయపు పని దినాలలో పొందగలరన్నారు. ఈనెల 16వ తేది నుండి మార్చి 2వ తేదీ వరకు ఈ కార్యాలయపు పని వేళలలో ఉదయం 11. 00 గం.ల నుండి సాయంత్రం 3.00 గం. వరకు టెండర్ ఫారాలు స్వీకరించబడునన్నారు. మార్చి రెండవ తేదీ సాయంత్రం 4.00 గంటలకు టెండర్లు ఓపెన్ చేయబడతాయని ఆయన తెలిపారు. టెండరు వేయుటకు కావలసిన అర్హతలు, నిర్వహణ నియమావళి, వార్షిక లీజు స్థిరీకరణ టెండరు షెడ్యూల్ నందు పొందుపరచడం జరిగిందన్నారు. టెండరును రద్దు పరచు అధికారం జిల్లా కలెక్టర్‌కు కలదన్నారు. ఇతర వివరములకు జిల్లా పర్యాటక అధికారి పర్యాటక శాఖ, కోనసీమ జిల్లా 9121725757 ఫోన్ నెంబర్‌ను సంప్రదించాలని ఆయన తెలిపారు.

# సీతంలో ప్రీ ఏఐ పాక్ట్ సమ్మిట్ సెషన్స్ నిర్వహణ





**విజయనగరం, (రాజధాని వార్తలు):** విజయనగరంలోని సత్య ఇన్స్టిట్యూట్ ఆఫ్ టెక్నాలజీ అండ్ మేనేజ్‌మెంట్ (SITAM) "Building Intelligent India: The Role of AI & Data Science" అనే అంశంపై ప్రీ AI ఇంపాక్ట్ సమ్మిట్ సెషన్స్ నిర్వహించింది. ఈ కార్యక్రమం ద్వారా విద్యార్థుల్లో కృత్రిమ మేధస్సు మరియు డేటా ఆధారిత సాంకేతిక పరిజ్ఞానంపై అవగాహన పెంపొందించడం లక్ష్యంగా పెట్టుకున్నారు. ప్రత్యేక అతిథి నవీన్ కుమార్ పోలిపల్లి, సింగపూర్‌కు చెందిన AI నిపుణుడు, కృత్రిమ మేధస్సు ప్రపంచ పరిశ్రమలను వేగంగా మార్చుతోందని పేర్కొన్నారు. భవిష్యత్ సాంకేతిక రంగంలో రాణించాలంటే విద్యార్థులు విశ్లేషణాత్మక నైపుణ్యాలు మరియు నైతిక AI అభివృద్ధిపై దృష్టి పెట్టాలని సూచించారు. వి.కృష్ణారావు, ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వ మాజీ చీఫ్ ఇంజనీర్, AIను ఇంజనీరింగ్ మరియు జాతీయ అభివృద్ధిలో వినియోగించే అవకాశాలపై మాట్లాడారు. విద్యార్థులు పరిశోధన మరియు ఆవిష్కరణలలో చురుకుగా పాల్గొనాలని ప్రోత్సహించారు. డైరెక్టర్ మజ్జి శశిభూషణ రావు మాట్లాడుతూ, ఇలాంటి AI కార్యక్రమాలు విద్యార్థులకు ఆధునిక సాంకేతిక పరిజ్ఞానంపై ప్రత్యక్ష అవగాహన కల్పిస్తాయని, ఇది SITAM ఆవిష్కరణాత్మక దృక్పథానికి నిదర్శన మని అన్నారు. ప్రిన్సిపల్ డా.డి.వి.రామమూర్తి మాట్లాడుతూ, పరిశ్రమలకు అనుగుణమైన విద్య అందించడానికి AI ఆధారిత విద్య అత్యంత అవసరమని పేర్కొన్నారు. ఆర్ & డి డీన్ డా. ప్రసూన వి.జి. మాట్లాడుతూ, ఈ సెషన్లు పరిశోధనా సంస్కృతిని బలోపేతం చేస్తాయని, విద్యార్థులు సామాజిక మరియు పారిశ్రా మిక సమస్యలకు AI ఆధారిత పరిష్కారాలు కనుగొనే దిశగా ముందుకు సాగాలని సూచించారు. కంప్యూటర్ సైన్స్ అండ్ ఇంజినీరింగ్ విభాగాధిపతి డా.జి.వేణుమాధవరావు మాట్లాడుతూ, ఇలాంటి నిపుణుల సమావేశాలు విద్యార్థులను పరిశోధన మరియు ఆవిష్కరణల వైపు ప్రేరేపిస్తాయని అన్నారు. అసోసియేట్ ప్రొఫెసర్ డా.వై.దినేష్ కుమార్ మాట్లాడుతూ, ఈ కార్యక్రమం ఆధునిక AI ధోరణులపై విలువైన అవగాహన కల్పించిందని, విద్యార్థులను గ్లోబల్ అవకాశాల వైపు ప్రోత్సహించిందని తెలిపారు. ఈ కార్యక్రమం ద్వారా SITAM భవిష్యత్‌కు సిద్ధమైన సాంకేతిక నిపుణులను తీర్చిదిద్దే తన లక్ష్యాన్ని మరింత బలపరుచుకుంది.

# ఎఫ్ స్టీన్ ఫైల్స్‌పై పూర్తిస్థాయిలో విచారణ జరిపించాలి

## - బ్రిటన్ తరహాలో బాధ్యులు రాజీనామా చేయాలి : సి డబ్ల్యూ సి సభ్యుడు రుద్రరాజు



**అమలాపురం, (రాజధాని వార్తలు):** కేంద్రంలోని బిజెపి ప్రభుత్వం రాహుల్ గాంధీని చూసి వనికిపోతుందని ఏదో విధంగా పార్లమెంటు నుంచి బయటకు పంపించేందుకు కుట్రలు చేస్తుందని సి డబ్ల్యూ సి సభ్యుడు, పిసిసి మాజీ అధ్యక్షుడు గిడుగు రుద్రరాజు ఆరోపించారు. గతంలో రాహుల్ గాంధీని పార్లమెంట్ నుంచి బయటకు పంపించినా ఆయన నమ్ముకున్న న్యాయం తిరిగి పార్లమెంటులో కూర్చోబెట్టిందన్నారు. మరోసారి అదేవిధంగా చేయాలని ప్రయత్నిస్తే పరిణామాలు తీవ్రంగా ఉంటాయని హెచ్చరించారు. అమలాపురం ప్రెస్ క్లబ్‌లో గురువారం కాంగ్రెస్ జిల్లా శాఖ అధ్యక్షుడు కొత్తూరి శ్రీనివాస్ అధ్యక్షతన జరిగిన సమావేశంలో కేంద్ర మాజీ మంత్రి జేడీ శీలంతో కలిసి ఆయన పాల్గొని మాట్లాడారు. ప్రపంచాన్ని వణికిస్తున్న ఎఫ్ స్టీన్ ఫైల్స్ వ్యవహారంలో బిజెపి ప్రభుత్వం కూరుకుపోయిందని విమర్శించారు. దేశ అంతర్గత వ్యవహారాలను తాకట్టు పెట్టే విధంగా కేంద్రంలోని మోడీ ప్రభుత్వం వ్యవహరిస్తుందని ఆధారాలతో సహా రాహుల్ గాంధీ వివరించినట్టు వెల్లడించారు.దేశ ఇంధన భద్రతతో పాటు డేటా, ఆర్థిక, రాజకీయ, సామాజిక అంశాలతో పాటు సైన్స్ అండ్ టెక్నాలజీని కూడా ఇతర ప్రభుత్వాలకు రహస్యంగా చేరవేసినట్టు పార్లమెంటులో రాహుల్ గాంధీ వివరిస్తుంటే ఏదో విధంగా ఆయనను మరోసారి పార్లమెంటు నుంచి బయటకు పంపించే ప్రయత్నం చేస్తున్నారని ఆయన ధ్వజమెత్తారు. ఎఫ్ స్టీన్ ఫైల్స్ వ్యవహారంలో అంతర్జాతీయంగా చర్చ జరుగుతుందని అయితే భారతదేశంలో ఇప్పుడిప్పుడే గ్రామీణ ప్రాంతాలకు విస్తరిస్తుందన్నారు. ఇదే వ్యవహారంలో బ్రిటన్ దేశంలో ఎందరో నాయకులు రాజీనామాలు చేసి విచారణకు సిద్ధపడ్డారన్నారు. ఈ వ్యవహారంలో దేశానికి సంబంధించి హరదీప్ కుయర్, గౌతమ్ ఆదాని పేర్లు బయటకు వచ్చాయన్నారు. వారిని రక్షించేందుకు మోడీ ప్రభుత్వం పనిచేస్తుంది తప్ప దేశానికి జరుగుతున్న ద్రోహాన్ని పట్టించుకోవడంలేదని విమర్శించారు. భారతదే శంపై చైనా దాడి సంఘటనలో జరిగిన అనేక అంశాలను నరవనే ఎన్నో వాస్తవాలను పుస్తక రూపంలో బయటకు తీసుకువచ్చారని వివరించారు. నరవనే ప్రస్తావించిన అనేక అంశాలను పార్లమెంటులో రాహుల్ గాంధీ వివరిస్తుంటే చర్చకు రాకుండా బిజెపి ప్రభుత్వం అడ్డుకుంటుందని విమర్శించారు. మోడీ ప్రభుత్వం అమెరికాకు దాసోహం అయి పోయిందన్నారు. అంతర్జాతీయంగా జరుగుతున్న ఈ రెండు వ్యవహారాలపై చర్చ జరగడంతో పాటు బాధ్యులైన వారిపై చర్యలు తీసుకుని శిక్షించాల్సిన అవసరం ఎంతైనా ఉందని ఆయన పేర్కొన్నారు. కేంద్ర మాజీ మంత్రి జేడీ శీలం మాట్లాడుతూ మార్చి నెలలో పిసిసి అధ్యక్షురాలు షర్మిల కోనసీమ జిల్లాలోని రెండు అసెంబ్లీ నియోజకవర్గాలలో జరిగే సమావేశంలో పాల్గొంటారని ఆయన వెల్లడించారు. రెండు దశాబ్దాల పాటు పేద వర్గాలకు ఉపాధిని కల్పించిన జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకాన్ని తుడిచి పెట్టేందుకు మోడీ ప్రభుత్వం పనిచేస్తుందని విమర్శించారు. ఉపాధి హామీ పథకానికి మహాత్మా గాంధీ పేరును తొలగించటం దారుణమైన చర్యగా ఆయన పేర్కొన్నారు. పేదలకు ఉపాధి హామీ కల్పిం చేందుకు కాంగ్రెస్ ప్రభుత్వం చట్టాన్ని తీసుకువస్తే దాన్ని తుంగలో తొక్కి మోడీ ప్రభుత్వం హామీలేని ఉపాధిని ప్రజలకు అందించే ప్రయత్నం చేస్తుంద న్నారు. కాంగ్రెస్ పార్టీకి పూర్వ వైభవం తీసుకు వచ్చేందుకు నాయకులు, కార్యకర్తలు సమిష్టిగా శ్రమించాలన్నారు. గ్రామస్థాయి నుంచి మండల, నియోజకవర్గ స్థాయిల్లో కోఆర్డినేషన్ కమిటీలను ఏర్పాటు చేయాలని నాయకులకు కార్యకర్తలకు దిశా నిర్దేశం చేశారు. రాష్ట్రానికి న్యాయం జరగాలంటే మళ్ళీ కాంగ్రెస్ రావాలని అన్నిచోట్ల ఫ్లెక్సీలు ఏర్పాటు చేయాలని, అందరికీ హస్తం గుర్తు కనిపించేలా ఎక్కడికక్కడ హోర్డింగులు ఏర్పాటు చేయాలన్నారు. త్వరలో జరిగే షర్మిల పర్యటనను విజయవంతం చేసే విధంగా అందరూ సమన్వయంతో పని చేయాలని సూచించారు.

# డ్రగ్స్ రహిత సమాజమే మన లక్ష్యం కావాలి




**అమలాపురం, (రాజధాని వార్తలు):** డ్రగ్స్‌రహిత సమాజ నిర్మాణమే లక్ష్యంగా ప్రతి ఒక్కరు ముందుకు సాగాలని అమలాపురం పట్టణ ఎస్సై కిషోర్‌బాబు పిలుపునిచ్చారు. గురువారం అమలాపురం మహాత్మా గాంధీ మున్సిపల్ ఉన్నత పాఠశాలలో ప్రధానోపాధ్యాయుడు కాశిఘన సత్యనారాయణ అధ్యక్షతన జరిగిన కార్యక్రమంలో ఆయన పాల్గొని మాట్లాడారు. ఆధునిక సమాజంలో డ్రగ్స్ ఎంత ప్రమాదకరంగా మారాయో అదేవిధంగా సైబర్ క్రైమ్స్ పెరిగిపోయాయన్నారు. వాటిని అరి కట్టేందుకు విద్యార్థులంతా సంఘటితంగా కృషి చేయాలన్నారు. సమాజంలో సైబర్ క్రైమ్స్ ఏ విధంగా జరుగుతున్నాయో ఎప్పటికప్పుడు తెలుసుకుంటూ వాటిని అధిగమించేలా ప్రతి విద్యార్థి కుటుంబ సభ్యులకు వివరించాలన్నారు. ఏ ఒక్కరు సైబర్ క్రైమ్ బారిన పడకుండా చూసేందుకు పోలీస్ యంత్రాంగం నిరంతరం పనిచేస్తుందన్నారు. అయినప్పటికీ విద్యావంతులు అయిన కొందరు మోసగాళ్ల బారిన పడి నష్టపోతున్నారని వివరించారు. పొగాకు రహిత ప్రాంతంగా ప్రకటిస్తూ పాఠశాల నుంచి విద్యార్థులతో కలిసి ఆయన ర్యాలీ నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు బివిఎన్ వెంకటేశ్వరరావు, కె.ఆర్.ఎన్ ప్రసాద్, కే వి వి సత్యనారాయణ, బొక్కా రామకృష్ణ, తులసి, వసంత, రత్న మని, భవాని, అన్నపూర్ణ తదితరులు పాల్గొన్నారు.

# RAJADHANI CLASSIFIEDS Ad. Call
## 9440662699, rajadhanivartalu.com

### EDUCATIONAL

- కల్లం ఇంజనీరింగ్ కాలేజీ, గుంటూరు, 0863-2119726
- యస్ ఆర్ ఐ అకాడమీ ఆఫ్ సైన్సెస్ అండ్ హాస్పిటల్, మంగళగిరి 08645-230101
- ఎయిమ్స్ హాస్పిటల్, మంగళగిరి 9493065718
- యస్ ఆర్ యమ్ యూనివర్సిటీ, ఏపీ నీరుకొండ, 0863-2429299
- విట్ యూనివర్సిటీ, ఏపీ, ఐనవోలు, 0863-2370444
- IVY Overseas, Vijayawada 73375 55680
- VIVA School, Nambur 0866 668 8999
- అరవింద స్కూల్ వేర్ ఈచ్ చైల్డ్ ఈజ్ స్పెషల్, మంగళగిరి 08645-246878
- Eurekha Child, An AID India Initiative, Chennai 89398 20480
- Adarsha Educational Society Visakhapatnam, 0891-287 4605
- SPRITS Colleges, Kadapa, 9848664650
- Centuriaon University Rollavaka, AP 9840015963

### HOSPITALS

- అష్రఫ్ మెటర్నిటీఇ అండ్ టి మల్టీ స్పెషాలిటీ హాస్పటల్, విజయవాడ డా.యం.ఎ. రెహమాన్, 0866-2475087
- చింతలూరు ఆయుర్వేదం డాక్టర్ డి.విశ్వనాథ్, 9032990138
- హాసిని మల్టీ స్పెషాలిటీ హాస్పటల్ మండడం, డా. రహీమ్ బాషా 87902 27564
- శాస్త్రి బామ్ ఆయుర్, మంగళగిరి, 7999959999
- Manipal Hospitals, Vijayawada, 0866-2469700
- Sri Sivanath Ayurvedic Clinic Vijayawada, 09440 162256
- Rushad Opticals,Mangalagiri 99667 87654

### MATRIMONIAL

- కావ్యశ్రీ మ్యారేజ్ లింక్స్:1వ, 2వ,లేట్ మ్యారేజెస్, తోడు,సంబధాలు, డైవోర్సీస్, విడోస్, డోయర్స్,పెన్షనర్లకు,అన్ని కులాల వారికీ పోస్ట్ సెటిల్మెంట్లు(స్త్రీలకు ఫ్రీ రిజిస్ట్రేషన్) ఫోన్: 9100669324
- జానీ మ్యారేజ్ లింక్స్, విజయవాడ 985394613
- Post your Alliances ad on Rajadhani Vartalu NewsPaper
- Post your Alliances ad on rajadhanivartalu.com

### REAL ESTATE

- New Sneha Builders & Developers, Kurnool, AP 9440662699
- గాలిసా రియల్ ఎస్టేట్, అమరావతి 9440662699
- Apartments for Sale, Attractive Price,Crystal Constructions, Gated Community, NRI Hospital Road, Srinivasam Apartments, Mangalagiri, 9440662699
- ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ప్రభుత్వ ఉద్యోగుల పరస్పర సహాయ సహకార గృహనిర్మాణ సంఘం, 0866-2452129
- ప్రైమ్ లివింగ్ రియల్ ఎస్టేట్ మంగళగిరి, 994860855

### NGO's

- శ్రీ శారదా పీఠం, విశాఖపట్నం 0891-2763332
- జ్ఞానందం, ఐనవోలు చర్చ్ 8790878542
- ఇమ్మానుయేల్ చర్చ్, ఐనవోలు 9866777439
- Christian Rights Protection Service of India, Vijayawada 79897 88645
- రామయ్య చారిటబుల్ ట్రస్ట్ ప్రెసిడెంట్ చి.రమేష్, మంగళగిరి 0863-999999

### RESTAURENTS

- New Continental Park Hotel Vijayawada, 0866-6679999
- అయ్యూబ్ బిర్యానీ హౌస్, ఇబ్రహీంపట్నం 9502727306
- Hotel Ilapuram, Vijayawada 0866-2575251
- Lemontree Premier, Vijayawada, 0866-6919999
- Bismilla Biryani Point Tadepalli, 6300096288
- Khaleel Bhai Family, Restaurent, Guntur 855087555
- Novotel,Vijayawada 0866-6688999
- నాని స్వీట్స్, మంగళగిరి 8374220220, 9989229799
- Lakshmi Mourya Malkapuram, 9052631122
- Seweet Magic, Mangalagiri 9059323334
- Hello Idly, Mangalagiri 95424 93333
- Chill Out Restaurent Undavalli, 8179549922
- Hotel Park Residency Vijayawada-81216 69996

### COMPANIES

- ఈ-కామర్స్ కన్సల్టింగ్ నవీన్, 9008640610
- Insurence needs for NRI's Call 6305479394
- Hareesh Video Shooting 9666643567
- S RICE Traders Vijayawada 9849741984
- రవికాంత్, ఐటీ కన్సల్టింగ్ 9908188454
- ఎస్ట్రానిక్స్ స్మార్ట్ సొల్యూషన్స్, మంగళగిరి 0866-2466675
- ఐవిస్ ఇ-సర్వీలియన్సు కంపెనీ మంగళగిరి, 040-40038590
- నవీన్ ఈకామర్స్ కన్సల్టింగ్ 9008640610
- యూ యస్ ఎ స్మార్ట్ డీల్స్ గ్లోవ్స్ మాస్క్స్ 001-2489965595
- సిహెచ్.చంద్రశేఖర రెడ్డి, ది నూతక్కి పాథమికవ్యవసాయ సహకార పరపతి సంఘం లిమిటెడ్, 08645-275239
- ఇన్కమ్ టాక్స్ ప్రాక్టీషనర్లు మంగళగిరి, 789998999
- Visakha Healthcare 92466 46561
- Vivanta, Vijayawada 0866 664 4444
- Minerva Grand 0866 667 8888
- Rain Tree Park, Nambur, ijmprop.com
- Echo Friendly Bags, Hyderabad-92461 69069
- ఏపీ యస్ యస్ డి సి హెల్ప్ లైన్ తాడేపల్లి, 8004252422
- Sri Venkateswara panbrokers, Guntur 0863-2228628
- మధు గ్రాఫిక్స్ డిజైనర్, హైదరాబాద్ 6303728907
- AICA Events, 9133133688
- శ్రీ దుర్గా డిజైనర్స్ లేడీస్ టైలర్స్ మంగళగిరి, 9959308664
- Madeena Trading Company Vijayawada, 9000628426
- పొట్లాబత్తుని శ్రీకాంత్ లక్ష్మి సారీస్, మంగళగిరి 08645-234002
- డిజిటల్ ఎక్స్‌పోనెంట్స్, కిషోర్ digitalexponents.in 7793903754
- చైతన్య జి.జి బ్యాంక్, రాయపూడి గుంటూరు జిల్లా, 08645-244266
- ఏపీ యస్ ఆర్ టి హెల్ప్ లైన్ తాడేపల్లి, 0863-2340678
- జవహర్ ఆటోనగర్ ఆటోమొబైల్ టెక్నికల్ అసోసియేషన్ 9394139239, 8143444459
- Capital Way Residency, Tadepalli, 9493523232
- Lemon Tree Hotel, Vijayawada, 866 691 9999
- For Classifieds ad, Call 9440662699
- Rajadhani Real Estate Plots,Amaravati, AP Buy / Sell 9440662699

RAJADHANIVARTALU.COM
9440662699


# కార్మిక వ్యతిరేక చట్టాలను రద్దు చేయాలి

## - సార్వత్రిక సమ్మెకు మద్దతుగా నిరసన చేపట్టిన వామపక్షాలు, కార్మిక సంఘాలు






**అమలాపురం, (రాజధాని వార్తలు):** కార్పోరేట్ అనుకూల, కార్మిక ప్రజా వ్యతిరేక విధానాలను నిరసిస్తూ కార్మికులు నిరసన చేపట్టారు. దేశవ్యాప్త సార్వత్రిక సమ్మెలో భాగంగా అంబేద్కర్ కోనసీమ జిల్లా ఉప్పలగుప్తం మండలం ఎస్. యానాంలో ఐఎన్‌టియుసి అనుబంధ సంస్థ ఆధ్వర్యంలో ది రవ్వ కాంట్రాక్ట్ ఎంప్లాయిస్ యూనియన్ కార్మికులు, అమలాపురంలో కార్మిక సంఘాలు నిరసన చేపట్టారు. ప్రభుత్వాలు తీసుకు వచ్చే కార్మిక వ్యతిరేక చట్టాలను వెంటనే రద్దు చేయాలని డిమాండ్ చేశారు. 1 లేబర్ కోడ్స్ రద్దు చేయాలని, 2.విశాఖ ఉక్కుతో సహా ప్రభుత్వ రంగ సంస్థల ప్రైవేటీకరణ ఆపాలని, 3 కార్మిక చట్టాలు పునరుద్దరణ చేయా లని, 4 కాంట్రాక్టు కార్మికులకు కనీస వేతనం రూ. 30 వేలు ఇవ్వాలని,5 రిటైర్ అయిన కార్మికులకు కనీస పెన్షన్ రూ.12 వేలు ఇవ్వాలని, 6 రిటైర్ అయిన కార్మికులకు కరువు భత్యం అమలు చేయాలని, 7 ఆటో, లారీ ట్రాన్స్పోర్టు, భవన, హమాలి, తోపుడుబళ్ళు, తదితర అసంఘటితరంగ కార్మికులకు సమగ్ర చట్టం చేయాలని, 8 ఉపాధి హామీ పథకంలో మార్పులను రద్దు చేసి పట్టణ ప్రాంతాల్లో నూ అమలు చేసి 200 రోజులు పని కల్పించాలని, 9 కాంట్రాక్టు ఔట్ సోర్సింగ్, టైమ్ స్కేల్ తదితర ఉద్యోగుల్ని రెగ్యులర్ చేయాలని, 10 సీపీఎస్ రద్దు-పాత పెన్షన్ విధానాన్ని అమలు చేయాలని డిమాండ్ చేశారు. అలాగే దేశవ్యాప్త సార్వత్రిక సమ్మెకు మద్దతుగా అమలాపురంలో వామపక్షాలు, కార్మిక సంఘాలు ఆధ్వర్యంలో నిరసన ర్యాలీ చేపట్టారు. ఈదరపల్లి నుండి అమలాపురం గడియార స్తంభం వరకు ప్రభుత్వ వ్యతిరేక నినాదాలతో ర్యాలీగా తరలి వెళ్లారు. మాజీ ఎమ్మెల్సీ ఇళ్ళ వెంకటేశ్వరరావు మాట్లాడుతూ దేశ వ్యాప్తంగా 8గంటల పని దినాలు అమలయ్యేలా కేంద్ర ప్రభుత్వం చర్యలు తీసుకోవాలన్నారు. లేబర్ కోడ్స్ రద్దు చేయాలని వెంకటేశ్వరరావు డిమాండ్ చేశారు.

# నష్టాలు వాటిల్లకుండా ఉండేందుకు మాక్ డ్రిల్ దోహదం

**సామర్లకోట, (రాజధాని వార్తలు):** జాతీయ విపత్తులు కలిగినప్పుడు ప్రాణ నష్టం, ఆస్తి నష్టం, ప్రకృతి నష్టం జరగకుండా వాటిని సమర్థవంతంగా ఎదుర్కొనేందుకు మాక్ డ్రిల్ కార్యక్రమాలు దోహదపడతాయని తహసిల్దార్ కే చంద్రశేఖర్ రెడ్డి అన్నారు. సామర్లకోట మండలం మాధవపట్నం జిల్లా పరిషత్ హైస్కూల్ ఆవరణలో నేషనల్ డిసస్టర్ రెస్పాన్స్ ఫోర్స్మరియు, స్టేట్ డిసస్టర్ రెస్పాన్స్ ఫోర్స్ బృందాల సంయుక్త ఆధ్వర్యంలో జాతీయ విపత్తులను ఎదుర్కొనే క్రమములో భూకంపాలు, వరదలు, ఉరుములు, అగ్ని ప్రమాదములు వంటి ఎమర్జన్సీ సమయములలో తీసుకొన వలసిన జాగ్రత్తలు, వాటి కోసం వాడే పరికరాల వినియోగంపై డెమో అవగాహన కార్యక్రమం నిర్వహించారు. పాఠశాల విద్యార్థులకు అవగాహన కల్పించే కార్యక్రమంలో భాగంగా పలు కృత్యాలతో మాక్ డ్రిల్ నిర్వహిం చారు. ఈ కార్యక్రమం 10వ బెటాలియాన్ కమెండెంట్ వివియన్ ప్రసన్న కుమార్ ఆధ్వర్యంలో జరగగా తహశీల్దార్ కె చందటశేఖర రెడ్డి, ఇనస్పెక్టర్, సుశాంత్ కుమార్ బెహరా, టీము సభ్యులు పాల్గొన్నారు.

# కరప మండలంలో ఉజ్వల 3.0 ఉచిత గ్యాస్ సిలిండర్ల పంపిణీ





**కరప, (రాజధాని వార్తలు):** ప్రధాన మంత్రి ఉజ్వల 3.0 పథకం ద్వారా కరప మండలంలోని పెనుగుదురు, నడకుదురు గ్రామాల్లో మహిళలకు ఉచిత గ్యాస్ సిలిండర్ల పంపిణీ కార్యక్రమం గురువారం నిర్వహించారు. కరప మండల జనసేన అధ్యక్షుడు బండారు మురళి ఆధ్వర్యంలో ఎమ్మెల్యే పంతం నానాజీ ఆదేశాల మేరకు కరప గ్రామంలోని హెచ్‌పీ గ్యాస్ ఏజెన్సీ ద్వారా మొత్తం 530 మంది లబ్ధిదారులకు. ఇప్పటివరకు కరప మండలంలో 320 మంది లబ్ధిదారులకు గ్యాస్ సిలిండర్లు, స్టవ్‌లు, రెగ్యులేటర్లు పంపిణీ జరిగిందని తెలిపారు. పెనుగుదురు గ్రామపంచాయతీ కార్యాలయం వద్ద గురువారం పెనుగుదురు, నడకుదురు గ్రామాలకు చెందిన 22 మంది మహిళలకు సిలిండర్లు అందజేశారు. ఈ సందర్భంగా బండారు మురళి మాట్లాడుతూ కూటమి ప్రభుత్వం ప్రజల సంక్షేమమే లక్ష్యంగా పనిచేస్తోందని తెలిపారు. ప్రధానమంత్రి నరేంద్ర మోదీ, ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు, ఉప ముఖ్యమంత్రి కొణిదల పవన్ కళ్యాణ్ నాయకత్వంలో పలు సంక్షేమ కార్యక్రమాలు సమర్థవంతంగా అమలు చేస్తున్నట్లు పేర్కొన్నారు. దీపం పథకం ద్వారా సంవత్సరానికి మూడు ఉచిత గ్యాస్ సిలిండర్లు ప్రభుత్వం అందిస్తోందని వివరించారు. ఈ కార్యక్రమంలో సొసైటీ అధ్యక్షుడు రెడ్డిపల్లి నారాయణ రావు, మాజీ ఎంపీటీసీ తుమ్మలపల్లి మాస్టర్‌రావు, నీటి సంఘం అధ్యక్షుడు గోవిందు, జనసేన పార్టీ గ్రామ కమిటీ అధ్యక్షుడు గంట నానిబాబు, జనసేన వీర మహిళ గుబ్బల భవాని, నడకుదురు గ్రామ అధ్యక్షుడు బిరద భాస్కర్ తంబయ్య, ఆత్మ కమిటీ చైర్మన్ గొల్లపల్లి చంద్రశేఖర్, సింగంపల్లి నాగేశ్వరరావు, గొడ్డటి పాలెం గ్రామ అధ్యక్షుడు వీరం రెడ్డి ముత్యాలరావు తదితరులు పాల్గొని లబ్ధిదారులకు సిలిండర్లు అందజేశారు. కూటమి నాయకులు, వీర మహిళలు, ప్రభుత్వ అధికారులు, పంచాయతీ సిబ్బంది పాల్గొన్నారు.

# "నారీసెల్" విభాగంలో టీవోటీగా ఫణిశ్రీ అవకాశం

**సామర్లకోట, (రాజధాని వార్తలు):** మహిళా సాధికారత ప్రయత్నంలో మరో అడుగు ముందుకేస్తూ ఏర్పాటు చేసిన "నారీ సెల్" విభాగంలో మొట్టమొదటి టిఓటి బృందావన సామర్లకో టకు చెందిన సమాజ సేవకురాలు ఫణిశ్రీ స్థానం సంపాదించుకొని శిక్షణను పూర్తి చేసుకున్నట్టు ఫణిశ్రీ చెప్పారు. గురువారం సాయంత్రం ఆమె ఒక ప్రకటనలో తెలుపుతూ మహిళల కోసం మహిళల చేత నిర్వహించే నా రీసెల్ విభాగానికి సంబంధించి ఇంపాక్ట్ ఇంటర్నేషనల్ ఫౌండర్ గంప నాగేశ్వరరావు ఆధ్వర్యంలో హైదరాబాదులోని క్షత్రియ హోటల్లో రాష్ట్రస్థాయిలో 42 మంది మహిళలకు మొదటి బ్యాచ్ శిక్షణ కార్యక్రమం జరిగినట్టు చెప్పారు. శిక్షణ పొందిన నారీమణులు వారితో వారు పోటీ పడుతూ ఎన్నో విషయాలు నేర్చుకుని ప్రముఖుల చేతుల మీదగా సర్టిఫికెట్లు అందుకున్నట్టు చెప్పారు. మహిళా సాధికారత సాధించే క్రమంలో ఎదురయ్యే అడ్డంకులు, ఇబ్బందులను అధిగమించేందుకు, తోటి మహిళలకు చేయూతనిచ్చి వారికి భరోసాను కల్పిస్తూ వారి కాళ్లపై



వారు నిలదొక్కుకునే ఆత్మస్థైర్యాన్ని కలిగించేందుకు ప్రధాన లక్ష్యంతో నారీ సెల్ విభాగం పనిచేస్తుందన్నారు. అలాంటి ఉన్నత విలువలు కలిగిన విభాగంలో తాను సభ్యులు కావడం అదృష్టంగా భావిస్తున్నామన్నారు. ఈ సందర్భంగా "నారి సెల్" విభాగంలో శిక్షణ పొందిన ఫణిశ్రీకి పట్టణానికి చెందిన పలువురు అభినందనలు తెలిపారు.

Printed & Published by Pattan Hussain Khan, on behalf of M/S Vastitude Media Pvt.Ltd; Printed at Jagathi Publications Ltd., Sakshi Press, Survey No. 766/2 Ankireddy Palem Village, Guntur Rural, Dist. Guntur-522005, AP; Published at 6-45/1, Thullur Mandal, Guntur Dt,AP-522237; RNI NO: APTEL/2019/77985, Whatsapp: 9440662699,Email: rajadhanivartalu@gmail.com | Web: rajadhanivartalu.com | Founding Editor: Pattan Hussain Khan